నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 16 ఫిబ్రవరి 2023

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాజి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్ కోరారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు బీడీ కాలనీలో బుధవారం కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని కౌన్సిలర్ తో కలిసి చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దృష్టి లోపం ఉండకూడదనే ఉద్దేశం తో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజేందర్ రెడ్డి,కౌన్సిలర్లు మంగోలు చంది,సందుల నరేష్,సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంటలో పూల గుత్తులను తొలగించాలి

నవతెలంగాణ-చర్ల

పరదరాజుపూర్ గ్రామంలోని రైతు లక్ష్మకుల ఆనంరాజ్ ఆయిల్ పామ్ తోటలో పూల గుత్తులను (ఆబ్లేషన్) తీయడానికి మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తుందని, ఒకే మొక్కపై ఆడ, మగ పువ్వులు పూస్తాయన్నారు. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలని, ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆశ్రిని, విష్ణు , రైతులు తదితరులున్నారు.

కుల సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని శాలివాహన, నాయి బ్రాహ్మణ కుల సంఘాల భవన నిర్మాణాలకు బుధవారం అర్బన్ జెడ్పీటీసీ ప్రవీణ, సర్పంచ్ తల్పునూరి రేఖ శ్రీనివాస్, ఎంపీటీసీ మమత యాదగిరి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి హరీశ్ సహకారాలు అందిస్తున్నారని అందులో భాగంగానే కుల సంఘాల భవన నిర్మాణాలకు రెండు కుల సంఘాలకు కలిపి 10 లక్షల రూపాయలు సాంక్షన్ చేసినట్లు తెలిపారు. కుల సంఘాల నాయకులు మంత్రి హరీష్ రావును స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉడిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల్ రంగం, ఉప సర్పంచ్ జేకే రావు, టీఆర్ఎస్ అర్బన్ మండల అధ్యక్షులు ఎద్దు యాదగిరి, వార్డు సభ్యులు సుజన సంపత్ యాదవ్, సర్పంచులు, నాయి బ్రాహ్మణ శాలివాహన కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలం కేటాయింపు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు బుధవారం తహసీల్దార్ నుస్రానియా ఉన్నిసా బేగం, ఎంపీపీ లకవత్ మానస స్థలాన్ని కేటాయించారు. ఆరోగ్య కేంద్రానికి 30 గుంటల కేటాయింపును తెలిపారు. సర్పంచ్ తరాల లత మహేందర్, పంచాయతీ కార్యదర్శి శారద పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-వర్ధన్నపేట

అనుమానాస్పదంగా ఓ వ్యక్తి దారుణ హత్య చేసిన సంఘటన మండలంలోని గిర్తపూర్‌లో జరిగింది. పోలీసులు, మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... గిర్తపూర్ గ్రామానికి చెందిన డ్యాగ జహంగీర్(42) లక్ష్మి దంపతులకు కుమారుడు శ్యాంనాథ్(17), కుమార్తె వైష్ణవి(15) సంతానం. ఇద్దరు గజ్వేల్‌లోని హాస్టల్‌లో చదువుకుంటున్నారు. జహంగీర్ భార్య 3 సంవత్సరాల క్రితం భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లింది. అప్పటినుంచి జహంగీర్ ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసైయ్యాడు. మంగళవారం జహంగీర్ ఇంటివద్ద ఇద్దరు గుర్తుతెలియని కనిపించా రు. అప్పుడు జహంగీర్ మద్యం తాగుతున్నాడు. తరు వాత తన ఇంటికి తాళం వేసి ఉన్నది. మృతుడి తండ్రి బుధవారం ఉదయం గ్రామంలో టీ స్టాల్ దగ్గర టీ తాగుతుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తెల్లటి కారులో వచ్చి నీ కొడుకుని చంపేసి రూంలో వేశారని చెప్పి వెళ్లిపోయారు. అతను వెళ్లి చూడగా జంహంగీర్ మెడపై గాయమై రక్తపు మడుగులో మృతి చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడి తండ్రి సాయిబుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని గౌరాం ఎస్ ఐ సంపత్ కుమార్ తెలిపారు.

భూమి దక్కదంలేదనే బెంగతో రైతు మృతి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఇల్లు భూమి దక్కేటట్టు లేదనే బెంగతో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తి బుధవారం తన ఇంట్లో తుది శ్వాసవిడిచాడు. సిద్దిపేట జిల్లా అక్కర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని తిప్పరి బోయిన బాలరాజుకు సర్వే నంబరు 121/27లో 27 గుంటల భూమి ఉంది. ఇందులో నుంచి 15 గుంటల్లో గెస్ట్‌హౌస్ నిర్మించారు. ఉన్నతాధికారుల గెస్ట్‌హౌస్ వత్తిన ఉన్న స్థలంలో ఇల్లు నిర్మాణంతో పాటు జీవన ఉపాధి కోసం బ్రిక్ స్ట్ సెంటర్ పెట్టుకున్నాడు. వెంటనే బ్రిక్స్ సెంటర్ తొలగించాలని అధికారులు అతనికి నోటీసులు జారీ చేశారు. దీంతో పది రోజుల క్రితం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బాలరాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన భూమి, ఇల్లు దక్కేటట్టు లేదనే బెంగతో అక్కర్‌పేట గ్రామంలో బాలరాజు మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శివరాత్రి పర్వాల్లో పరిశీలన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లిలో ఈనెల 18న జరిగే శివరాత్రి పర్వాల్లను బుధవారం ఏసీపీ సతీష్, సీఐ ఎర్రల కిరణ్ పరిశీలించారు. పాట్లు పెళ్లికి వచ్చే వేలాదిమందికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆలయ కమిటీతో చర్చించారు. వాహనాల పార్కింగ్ , తాగునీటి వసతులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండేలా చూడాలని ఆలయ కమిటీకి సూచించారు. తాతర ఏర్పాట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఏసీపి తెలిపారు.

మారని మున్సిపాలిటీల రూపురేఖలు

- విలీన పంచాయతీల్లో అభివృద్ధి శూన్యం
- ఇరుకు రోడ్లు.. డ్రైయిజీ అస్తవ్యస్తం
- పార్కులు, సమీకృత మార్కెట్లు జాడేది?
- మున్సిపల్కకు మాస్టర్‌ప్లాన్ అవసరం
- వరద నిధులిస్తేనే అభివృద్ధికి ఛాన్స్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో 8 మున్సిపాలిటీలున్నాయి. రాష్ట్రంలో రెండో అతిపెద్ద జిల్లాగా ఉన్న సంగారెడ్డిలో మున్సిపాలిటీల అభివృద్ధి అంతిని మేరకు జరగథ్థేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపాలిటీల్లో పలు గ్రామాల్ని విలీనం చేశారు. వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మున్సిపాలిటీలుగా ఏర్పడిన కొత్త మున్సిపాలిటీలకు కూడా పట్టణ శోభ తీసుకురావాలి. కొన్ని మున్సిపాలిటీల్లో హెరాతా తప్ప అభివృద్ధిలో మార్పేమీ లేదనే విధంగా ఉన్నాయి. పంచాయతీలు మున్సిపాలిటీగా మారడం వల్ల పన్నుల భారం పెరిగింది తప్ప అభివృద్ధి ఫలాలు దక్కట్లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

పట్టణ శోభ ఏదీ?

సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేటతో పాటు అందోల్-జోగిపేట, నారాయణఖేడ్, ఆమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ మున్సిపాలిటీలున్నాయి. పాత మున్సిపాలిటీల్లో ప్రధాన రహదారుల విస్తరణ తప్ప కొత్త మున్సిపాలిటీల్లో అసలే పట్టని లేదు. సంగారెడ్డి మున్సిపాలిటీలో పోతిరెడ్డిపల్లి, చింతల పల్లి పంచాయతీలతో పాటు మల్కాపూర్‌లోని కొంత భాగాన్ని కలిపారు. సినిమారోడ్డు, అంబేద్కర్ విగ్రహం వెనక రోడ్డు విస్తరించలేదు. ఇప్పటికీ పట్టణంలో వీధిల్లోనే సంతలు నడుస్తున్నాయి. సమీకృత మార్కెట్ నిర్మాణం పూనాది దశలోనే ఉంది. పట్టణంలోని పార్కుల నిర్వహణ పట్టథ్థేదు. సదాశివపేట మున్సిపాలిటీలో సిద్ధారూఢ కపిలారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో వదు పంచాయతీలను కలిపారు. మున్సిపాలిటీల్లో కలిసిన గ్రామాల స్వరూపమేమీ మారలేదు. గ్రామాల్ని పట్టణంలో కలపడం తప్ప అభివృద్ధి ఏదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అందోల్-జోగిపేట పాత ఊరంతా ఇరు వైపు రోడ్లతోనే కొనసాగుతుంది. ప్రధాన రహదారి వెంట డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. నారాయణఖేడ్ రోథ్థ విస్తరణ, పార్కుల వనులు, సెంటర్ లైటింగ్ ఇంకా మెరుగవ్వాలి. బొల్లారం, తెల్లాపూర్, ఆమీన్‌పూర్ మున్సిపాలిటీలు అంతే ఉన్నాయి. పారిశ్రామిక వాడగా ఉన్న ప్రాంతాల్లో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో ప్రధాన రహదారులు, వీధి రోడ్ల విస్తరణ జరగలేదు. పార్కులు, చెరువులు, కుంటలు అభివృద్ధి కరోలేదు.

పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వం చెప్పింది. రోడ్ల విస్తరణ, పార్కులు, సమీకృత మార్కెట్లు, మెరుగైన డ్రైయినేజీ వ్యవస్థ ఇతర సదుపాయాలతో పట్టణ శోభ వస్తుందని ప్రజలూ ఆశించారు. మున్సిపాలిటీలు ఆశించిన మేరకు అభివృద్ధి చెందట్లేదు. విలీన పంచాయతీల్లో పాత పరిస్థితులే దర్శనమిస్తున్నాయి. ఇరుకైన రోడ్లు, పాంగింపొర్లే డ్రైయినేజీ, రోడ్ల వెంట మార్కెట్లు, దుమ్ముధూళి దర్శనమిస్తున్నాయి. కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించి పట్టణాభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టణాల్లో పచ్చదనం ఉట్టిపడేలా చెట్ల పెంపకం, డ్రైయినేజీ వ్యవస్థను ఆధునీకరించడం, ప్రజలు సేదతీరేందుకు అవసరమైన పార్కులు, చెరువులు, కుంటల్ని అందంగా తీర్చిదిద్దడం వంటివి జరగట్లేదు. వీధి దీపాల విద్యుదీకరణ, సమీకృత మార్కెట్ల నిర్మాణం విషయంలోనూ ముందడుగు లేదు. పట్టణ ప్రకృతి వనాలు పెట్టినా అవి పచ్చదనం సంరక్షించుకునే పరిస్థితిలోవేవు. క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమయ్యాయి.

కొత్త మాస్టర్ ప్లాన్‌తోనే అభివృద్ధి

జిల్లాలో 7 మున్సిపాలిటీలకు కొత్త మాస్టర్ ప్లాన్ అవసరముంది. దశాబ్ద కాలం పాటు రాబోయే అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని పట్టణ మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి చేయాలి. నిజాన, వాణిజ్య, పారిశ్రామిక జోన్లుగా విభజించి పనులు చేపట్టడం ద్వారా పట్టణాభివృద్ధి చేస్తారు. రద్దీ ఎక్కువగా ఉన్న రహదారుల్ని విస్తరించడం, ప్రధాన రోడ్లకు అనునందానంగా నడకదారులకు స్థలం కేటాయించడం, కమ్యూనిటీ హాల్స్, సమీకృత మార్కెట్ల ఏర్పాటు, క్రీడా ప్రాంగణాలు, వచ్చదనం కోసం పార్కులు, చెట్ల పెంపకం, మంచినీటి పైపులైన్ల విస్తరణ, మురుగు నీరు, వర్షపునీరు ప్రవహించేందుకు వీలుగా డ్రైయినేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, చెరువులు, కుంటల్ని పరిరక్షణగా అభివృద్ధి చేయడం వంటివి అత్యవసరంగా జరగాల్సి ఉంది. ఈ పనులన్నీ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం అనుమతులు ఇవ్వడం ద్వారా స్థాయిలో జరిగితేనే మున్సిపాలిటీలకు కొత్త శోభ సంతరించుకోనుంది. ఆ దిశగా కొన్ని పనులు జరుగుతున్నా ఆశించిన మేరకు మున్సిపాలిటీల రూపురేఖలు మారట్లేదని పట్టణ పౌరులు అభిప్రాయపడుతున్నారు.

మున్సిపాలిటీ	వార్డులు	జనాభా
సంగారెడ్డి	38	1,20,115
జహీరాబాద్	37	96,282
సదాశివపేట	26	56,500
ఆమీన్‌పూర్	24	1,10,100
అందోల్	20	32,190
తెల్లాపూర్	14	65,200
బొల్లారం	22	60,200
నారాయణఖేడ్	15	15,500

రాజీవ్ గృహకల్ప ఇళ్ల స్వాధీనం

- దమ్మ్యం వెల్లింది 14 ఏళ్ల
- పేదల గోడు పట్టని ప్రభుత్వం
- ఇళ్లు, స్థలం కోసం పోరాటం
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల ఆక్రమణ

నవతెలంగాణ-సిద్దిపేట ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప పథకంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పడంతో 14 ఏళ్ల క్రితం ఇళ్లలేని పేదలు దమ్మ్యం చెల్లించారు. ఇంత వరకూ ఇళ్ల నిర్మాణం ప్రారంభంకాలేదు. కట్టిన దమ్మ్యాన్ని తిరిగి ఇవ్వలేదు. అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్న పేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల, స్థలాల కోసం అనేక రూపాల్లో పోరాటాలు చేస్తూ వచ్చారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం రాజీవ్ గృహకల్ప ఇళ్లను పేదలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సాయిలు, ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ 2009లో సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెంబర్ 374/1లో ఐహెచ్ఎస్‌డీపీ (ఫేస్-2) పథకంలో 336 ఇళ్లను నిర్మించేందుకు పనులు చేపట్టారన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం రూ.1.54 లక్షలు కాగా అందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.64 వేలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా 41 వేలు, లబ్ధిదారుని వాటా రూ.49 వేలుగా నిర్ణయించారని తెలిపారు. 14 ఏళ్ల క్రితం 216 మంది లబ్ధిదారులు దమ్మ్యం కట్టినా వారికి ఇళ్లు ఇవ్వలేదన్నారు. పట్టణంలో వేలాది మంది పేదలు అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల కోసం దరఖాస్తులు చేస్తూ ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కంపెనీలు, రియల్ ఎస్టేట్ దందా కోసం వందల ఎకరాల్ని కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలకు వంద గజాల స్థలం ఇవ్వడానికి మాత్రం భూములేవని చెబుతోందన్నారు. సంగారెడ్డి పట్టణంలో రాజీవ్ గృహకల్ప ఇళ్ల పనులు పెండింగ్‌లో ఉన్నందున వాటిని పూర్తి చేసి దమ్మ్యం కట్టిన లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దమ్మ్యం కట్టిన పేదలకు పట్టణంలో ఇళ్ల స్థలాలివ్వాలన్నారు. గృహకల్పలో స్థలం, ఇళ్ల ఉన్నంపన అధికారులు వాటిని నిరుపేదల్నిగుర్తించి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక సార్లు అందోళనలు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతోనే పేదలు గృహకల్ప ఇళ్లలోని వెళ్లి స్వాధీనం చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్లకేటాయించాలని, అలా గుర్తించిన వారికి ఇళ్లు, స్థలాలు ఇవ్వాలన్నారు.పేదల విషయంలో పట్టీపడ్డవన్నట్లు వ్యవహరిస్తే ప్రజల్ని సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇళ్లు, స్థలాలిచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సుస్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు రాములు, షఫీర్, రాము, ఎల్లమ్మ, మల్లమ్మ, సుల్తాన రాజీవ్‌పేట తదితరులు పాల్గొన్నారు.

21న పదో తరగతి మోడల్ టెస్టు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఎస్ఎస్‌ఏ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం రామవహర్ గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశావ్ వేలం పిడుగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. ఎస్ఎస్‌ఏ విద్యా చరవర్లో తమ ప్రతిభ గుర్తించడం కోసం ఈ నెల 21న మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తామన్నారు. విద్యార్థులలో ఉన్న భయాందోళనను పోగొట్టి విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఎస్ఎస్‌ఏ కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్షలలో మంచి ప్రతిభను కనబరిచిన వారిలో మండలానికి ముగ్గురుకి బహుమతులు ఇవ్వడంతోపాటు ఆర్థిక సహాయాన్ని అన్నారు. మీకోసం చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్న పరీక్షను అయిపదం చేయాలని కోరుతున్నామన్నారు. ఎస్ఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యపై పోరాటమే కాకుండా విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది మరిని వివరాలకై 9533687400 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, వెంకటస్వామి, వెంకట్ రెడ్డి, మండల నాయకులు సాయి, రాజు పాల్గొన్నారు

పదో తరగతి మోడల్ టెస్టును ఆయుధం చేయండి

నవతెలంగాణ-జగదేవపూర్

ఎస్ఎస్‌ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి మోడల్ టెస్టు కరపత్రాన్ని జగదేవపూర్ మండల రెవెన్యూ అధికారి రమణీరెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకి విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు ఎస్ఎస్‌ఏ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ పరీక్షను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని అన్నారు. ప్రతిభ పరీక్షను ఉపయోగించుకొని తమ ప్రతిభను పరీక్షించుకోవాలని తెలిపారు. పోరాటాలు, ఉద్యమాలు కాకుండా విద్యార్థుల ప్రతిభను గుర్తించడం లో కూడా ఎస్ఎస్‌ఏ ముందు వుంటుందన్నారు. విద్యార్థులకు ఐంగారు భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో ఎస్ఎస్‌ఏ నిర్వహిస్తున్న ప్రతిభ పరీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ డివిజన్ అధ్యక్షులు నాదారం శేఖర్, మండల కార్యదర్శి శివ కుమార్, నాయకులు వంశీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో పాడ్డుతిరుగు సాగు అధికం

భారతీయ మానిగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డా.ఆరితే మాథుర్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

సిద్దిపేట జిల్లాలో పొద్దుతిరుగుడు అధిక విస్తీర్ణంలో సాగు చేశారని భారతీయ మానె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డా.ఆర్.కె మాథుర్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానంలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కింద పొద్దుతిరుగుడు వంటలో మెళకువలపై యాజమాన్య పద్ధతులపై శిక్షణ, వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పొద్దుతిరుగుడు వంట ప్రాముఖ్యత, కొత్త సంకర రకం తిల్లార్ ఐకే ఎన్‌యూఎస్‌హెచ్-1 విశిష్ట లక్షణాలు, దాని విత్తనోత్పత్తిలో కృషి చేసినందుకు తోర్నాల శాస్త్రవేత్తలను అభినందించారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎస్ శ్రీదేవి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పొద్దుతిరుగుడు సాగు విస్తీర్ణం పెంచడంలో పరిశోధన స్థానం వారు రైతులకు ఎప్పటికప్పుడు సంబేలు సూచనలను అందిస్తూ కృషి చేశామన్నారు. అనంతరం 51 మంది రైతులకు టార్పలిన్ కవరను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.పి.జగన్, మోహన్ రావు, శాస్త్రవేత్తలు ఉమారాణి, శ్వేత, సరిత, సాయినాథ్, శ్రీనివాస్, సర్పంచులు నరాశివరెడ్డి, దేవయ్య రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపిద్దాం

నవతెలంగాణ-చుంబుగు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ ఐల పరిని అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి ఉపాధ్యాయులను కోరారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ములుగు మండలం లోని ములుగు రెసిడెన్షియల్, ములుగు, క్వీరసాగర్ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా విద్యారంగం పూర్తిగా నిర్వీర్యానికి గురైందని. ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు లేక విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఉండగా కె జి బి వి ఉపాధ్యాయిని శ్రమదోపిడీ జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీ. శ్రీనివాస్ రావు , చంద్రారెడ్డి గారు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. యాదగిరి , జిల్లా కార్యదర్శులు వెంకట్ కిరణ్, ఎం. రవీందర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి సక్రియా పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శి సక్రియా తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరచిన అభ్యర్థి పాపన్నగారి మానిక్ రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి ఉపాధ్యాయులను కోరారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున వర్ధన్నపేట మండలంలోని కేజీబీవీలో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా విద్యారంగం పూర్తిగా నిర్వీర్యానికి గురైందని, ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు లేక విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఉండగా కేజీబీవీ టీచర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీ. శ్రీనివాస్‌రావు, చంద్రారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. యాదగిరి , జిల్లా కార్యదర్శులు వెంకట్ కిరణ్, ఎం. రవీందర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి సక్రియా పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన కారు

- డ్రైవర్ మృతి
- విద్యార్థులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ - చిన్నకోడూరు

గృహప్రవేశ కార్యక్రమం ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో డ్రైవర్ మృతి చెందారు. ఈ ప్రమాదాన్ని చూసి వేగం తగ్గించి నెమ్మదిగా వెళ్తున్న ఆటోను వెనుక నుంచి కారు ఢీకొట్టగా ఆటోలోని మగ్గురు విద్యార్థులకు తీవ్ర రక్తగాయాలైన ఘటన చిన్నకోడూరు మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. చిన్నకోడూరు ఎస్ఐ శివానందం, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... గోదావరిఖనికి చెందిన సింగరేణి ఉద్యోగి తాటిపాముల అరవింద్(31) హైదరాబాద్‌లో గృహ ప్రవేశం చేసుకుని తిరిగి స్వగ్రామమైన మందిర్యాలకు కుటుంబ సభ్యులతో కారులో తిరిగివచ్చుకుంటుండగా, ఈ క్రమంలో చిన్నకోడూరు మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ శివారులో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తా కొట్టింది. కారు నడుపుతున్న అరవింద్ మృతి చెందారు. కారులో ఉన్న తల్లి కవిత, భార్య సవ్య, పిల్లలకు గాయాలయ్యాయి. అదే సమయంలో ప్రమాదాన్ని చూసిన పాఠశాల విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో వేగం తగ్గించడంతో వెనుక నుంచి వస్తున్న కారు ఆటో ను ఢీకొనడంతో స్కూల్ విద్యార్థులు భానుప్రకాష్, ఆశోక్ రెడ్డి, అంబికలకు తీవ్ర ర

నవతెలంగాణ 2
సంగారెడ్డి
గురువారం 16 ఫిబ్రవరి 2023

సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌పై కౌన్సిలర్లు బుధవారం అవిశ్వాస తీర్మానం పెట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కౌన్సిలర్ల సంతకాలతో కూడిన కాపీని కలెక్టర్ డా.శరత్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అఫ్రోజ్ వడ్ల మహేశ్వరి మాట్లాడుతూ.. తెలంగాణ మున్సిపల్ 2019 చట్టం ప్రకారం మూడేండ్ల కాల పరిమితి ముగిసినందున అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామన్నారు. టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అందరిని సమానంగా చూస్తుందన్నారు. పార్టీకి ప్రతి కార్యకర్త ముఖ్యమని అభిప్రాయం నవీన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. నవీన్ బేగం, సహబుది బేగం, రేఖ బేగం, నవీన లలిత, నల్ల శివలక్ష్మి, పిచరగడి రేణుక,వొడెల రాజేశ్వరి, కోపరి లక్ష్మి ప్రసన్న, పులి మమిడి రాజు, నాగరాజ్, నేనవత్ శ్రీనివాస, శివకుమార్, రవి, కుద్దుస్ కురేషి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.21,30,000 విలువగల చెక్కులను ఖేడ్ నియోజకవర్గంలోని 57 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బుధవారం అందజేశారు. ఖేడ్ మండలంలోని రాజల్ గ్రామానికి చెందిన భూమయ్య భార్య అనారోగ్యానికి గురవగా.. రూ.7,000, రాజల్ గ్రామానికి చెందిన అంజయ్య భార్య అనుపత్తి ఖర్చుల నిమిత్తం రూ.7,000, హంగర్గా(జె) గ్రామానికి బనవు భార్య అనుపత్తి ఖర్చుల నిమిత్తం రూ.14,000, కర్పేర్ మండలంలోని రావ్తి గ్రామానికి చెందిన రాములు భార్య ఎల్లవ్వ అనుపత్తి ఖర్చుల నిమిత్తం రూ.24,000 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ గంగారాం, బ్లేడ్ ఫైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యవతి రెడ్డి, రావ్తి సర్పంచ్ శ్రావణి, గూడూరు మాజీ సర్పంచ్ జగన్, నాయకులు బస్వాగౌడ్, వీరన్న, శ్రీను, యువత విభాగం నాయకులు సాయి, పాత్రికేయులు భూమయ్య తదితరులు ఉన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి

నవతెలంగాణ-పుల్కల్

కాంగ్రెస్ పార్టీ నాటకూర్ మండలాధ్యక్షులు, శివంపేట ఉప సర్పంచ్ నత్తి దశరథ్ నూతన గృహప్రవేశ వేడుక బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ ప్రత్యేకంగా హాజరై ఆయన చేతుల మీదుగా గృహప్రవేశం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు సామాన్య కార్యకర్తగా ఉన్న దశరథ్ అంచెలంచెలుగా ఎదిగారన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మండలంలోని ప్రతీ కార్యకర్త కష్టపడి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఎన్ని దుష్టశక్తులు అడ్డువచ్చిన రాబోయే ఎన్నికల్లో ఆంటోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందన్నారు.

వెంకట్ కాజా జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలోని వట్‌పల్లిలో గల వెంకటకాజా దర్గా ఆశీర్వాదంతో ఈ నెల 19 నుంచి శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సంగారెడ్డి డీఎస్పీ రవీందర్‌రెడ్డి జోగిపేట సీఐ నాగరాజు, ఎస్సై అంబర్కార్‌తో పాటు కలిసి జాతర ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. దర్గా ఆశీర్వాదాలను, భోజన సమదాయాలను, వెంకటకాజ సమాధి ప్రాంతాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని విధాలైన సౌకర్యాలను కల్పించేందుకు వెంకట కాజా ట్రస్ట్ నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని వట్‌పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి వివరించారు. అంతకు ముందు దర్గా వద్ద డీఎస్పీ మొక్కు చెల్లించారు. ఆయన వెంట ట్రస్ను నిర్వాహకులు, ఆశ్రమ భక్తులు, పోలీస్ అధికారులు తదితరులున్నారు.



నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-జహీరాబాద్

నిరుపేదలకు తమ ప్రభుత్వం ఎల్లవేళా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాబానగరికి చెందిన ఎం.షేఫాలం కి మణ్ణారు అయిన లక్ష రూపాయల ఎల్ఓసిని బుధవారం స్థానిక కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇజ్రాయేల్ బాబీ, నత్తం మాదిరాజ్, మొహమ్మద్ యూనిస్ తదితరులు ఉన్నారు.

టీబి చాంపియన్లకు శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా టి.బి నివారణ విభాగం, టీబీ అలర్ట్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో 'బ్రేకింగ్ ది బ్యాయర్స్' ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన 15 మంది టి.బి చాంపియన్‌లకు స్థానిక డీటీసీటీ కార్యాలయంలో బుధవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. టి.బి నుంచి కోలుకున్న వారికి పటాన్‌చెరు మరియు సంగారెడ్డి డ్రిబ్లెంట్ కేంద్రంలో నుండి ఎంపిక చేసి వారి ద్వారా చికిత్స తీసుకుంటున్న వారికి ఏ విధంగా మద్దతు ఇవ్వాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. జిల్లా టి.బి కంట్రోల్ అధికారి డా.జి. రాజేశ్వరి కార్యక్రమానికి హాజరై ఛాంపియన్లను ఉద్దేశించి మాట్లాడారు. టిబి రోగులు తీసుకోవలసిన ఆహారం, ప్రభుత్వం ద్వారా చేపడ్డ కార్యక్రమాలను వారికి తెలియజేయాలని కోరారు. ఎన్జీఓఓ నిఖిల్ అరుణ, చెన్నయ్య, ప్రభాస్, నాగసుధా, బాలరాజ్, ప్రభు, బ్రేకింగ్ ది బ్యాయర్స్/ డిస్ట్రిక్ ప్రాజెక్టు లీడ్ పురుషోత్తం, జి. నర్సింలు, కృష్ణ ,అరుణ చంద్రకళ పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడికి రూ.2 లక్షల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన గుమ్మడిదలలో నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టిబ్బుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ బుధవారం రూ.2లక్ష111 విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు దేవుని చెరువు నర్సింలు ముదిరాజ్, సర్పంచ్ చిమ్మల నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ రూపా మొగులయ్య, జడ్పిటిసి శంకర్ గౌడ్, దేవారాయ కమిటీ బైర్లన్ మల్లం బాల్ రెడ్డి, వార్డు సభ్యులు కాంతంరి రవిందర్ రెడ్డి,అంబరాములు,ఆకుల సత్యనా రాయణ ,బందారా భాస్కర్,ఆకినారం రాము, ఆకుల ఆంజనేయులు, స్టార్ సంజీవ రెడ్డి,గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురై కర్ణాటకలో జహీరాబాద్ వాసి మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్‌కు చెందిన ఓ బియ్యం వ్యాపారి కర్ణాటకలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి మహమ్మద్ ముక్తార్(45) భార్యతో కలిసి బుధవారం.. కర్ణాటకలోని ఎత్నెల్లిలోని తన వ్యవసాయ పొలం వద్ద శనిగల రాసి వేయడానికి వెళ్ళగాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన టిప్పర్ వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముక్తార్ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఆమెను వీదర్ జిల్లా కేంద్ర వైద్యశాలకు తరలించారు. మృతుని అంత్యక్రియలను జహీరాబాద్ మండలంలోని మాడినోలో నిర్వహించనున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.



ఊట్ల జాతరకు కాట శ్రీనివాస్ గౌడ్ రూ.20వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామంలో ఈనెల 19 నుంచి 20 వరకు రెండ్రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ్ వానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం రూ.20వేలను విరాళంగా నిర్వాహకులకు అందించారు. ఎంపీ వీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్డె శ్రీశై, ఉపసర్పంచ్ రవీందర్, లిక్షపతి, తీతయ్య,శ్రీను, శ్రీశై, మైసయ్య,మహేష్ యాదవ్, ఆనంద్ గౌడ్, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాంరెడ్డిబావి, కానుకుంటలో మల్లన్న జాతర

నవతెలంగాణ-జిన్నారం

గుమ్మడిదల మండలంలోని రాంరెడ్డిబావి, కానుకుంట గ్రామాల్లో మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం జాతరలో భాగంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ మల్లన్నకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు మల్లి వీరారెడ్డి, ఎంపీటీసీలు గోవర్ధన్ గౌడ్,ప్రతాప్ రెడ్డి, కానుకుంట సర్పంచ్ నీలమ్మ జయశంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కిష్టారెడ్డి, మాపాలో రెడ్డి,దయాకర్ రెడ్డి,జె వెంకట్‌రెడ్డి, గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, హరివర్ధన్, రవికాంత్, నవీన్, వర్ధ రెడ్డి, రాంరెడ్డి, లిక్షపతి, శంకరయ్య, సుధాకర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సంగారెడ్డి

జహీరాబాద్

జహీరాబాద్

వట్‌పల్లి

రామచంద్రాపురం

జోగిపేట

నవతెలంగాణ-సంగారెడ్డి

సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే.. ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని టీటీసీ కల్యాణ మండపం దగ్గరలో గల గజేష్ నగర్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నుండి బాబా నగర్ సేవాలాల్ మహా మందిరం వరకు గిరిజన సంప్రదాయ ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు అధికారులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్.శరత్ తొందా ఊపి ప్రారంభించారు. అనంతరం బాబా నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సేవాలాల్ జన్మదినాన్ని అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించడం అనందంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, బంజారా ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

రామచంద్రాపురం : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప సూర్తి ప్రదాత అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో గల సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బంజారా భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో గిరిజనుల ఆర్థికంగా, సామాజికంగా అభ్యున్నతి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, గిరిజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ అని.. బంజారాలందరినీ ఏకం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకులు మహమ్మద్ యూసుఫ్ జైదల్ నారాయణ నర్సింలు రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : అందోల్ జోగిపేట మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్, అందోల్ మండల బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు రమావత్ చందర్ నాయక్ ఆధ్వర్యంలో అందోల్ గిరిజన హాస్టల్ ఆవరణలో సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బోగ్ బండార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను స్మరించుకొని, ఆయన ఆశయాలు ఆచరణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు మంక్యా నాయక్, జోగిపేట, వట్టివల్ల ఎస్‌బలు సామ్యా నాయక్, అందోల్ సింగ్, నాయకులు రంజిత్, దేవి సింగ్, శంకర్ నాయక్, శంకర్, ఎంతశ్ కృష్ణ, పి ఆర్ టి యూ మండల అధ్యక్షులు నరేశ్వర్, కౌన్సిలర్ దుర్గేష్, కోరదోయి నాగరాజ్, బీఆర్ఎస్ నాయకులు సత్యం, లక్ష్మణ్, నాగరత్నం గౌడ్,రంధంగ్రామ్, వెంకటేశం, సంతోష్ పాల్గొన్నారు.

వట్‌పల్లి : గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ వరకు ర్యాలీ నిర్వహించారు. కాగా గిరిజనుల ఆటాపాటలు, డాన్సులు, గిరిజనుల అలంకార వృత్తి పలువురిని ఆకట్టుకున్నాయి. మంచిర్యాల తాండా సర్పంచ్ దీప్లా నాయక్, టీఆర్ఎస్ నాయకులు నర్సింలు, సుఖాస్, రాజు, రవణ, వలువరు మహిళలు తదితరులు పాల్గొన్నారు

అంతేగాక స్థానిక ఎస్సై అంబర్కార్ ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి కావడంతో.. గిరిజన అలంకారానికి సంబంధించిన ఆడ్రాలో కూడిన బెల్ట్, పాగ ధరించడంతో వలువరు గ్రామస్థుల వస్త్రం చేశారు. లక్క నాయక్ తండ. లక్ష్మీదేవి తండా. అందోల బొగుడా, మేడికంద తాండాలకు చెందిన గిరిజన మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాన్ని కమ్మేస్తున్న విషపు పాగ

- ఇష్టారీతిన కాలుష్యాన్ని వదులుతున్న పరిశ్రమలు
- పక్కనే ఉన్న గురుకులంలో తరచూ అస్వస్థతకు గురవుతున్న విద్యార్థులు
- తాజాగా నలుగురు విద్యార్థులకు వాంతులు, విరేచనాలు
- అముపత్రికి తరలింపు

నవతెలంగాణ-జహీరాబాద్

పక్కనే ఉన్న పరిశ్రమలు విషపూరిత వాయువులను ఇష్టారీతిన వదులుతుండడంతో బాలికల్లో గురుకుల విద్యార్థులు తరచూ అనారోగ్యాల పాలవుతున్నారు. ఆయిల్ పరిశ్రమల వ్యర్థాల కారణంగా బుధవారం నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా.. కాలువ్య కారణాల నియంత్రణ మా త్రం జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..

జహీరాబాద్ మండలంలోని బూచినిల్లి గడ్డపై రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలతో మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసింది. ఆ పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థి జులు జేతగ. సీట్ పరీక్షలు రాసేందుకు ఇక్కడే ఉండి విద్యార్థులు అభ్యసిస్తున్నారు. దీనికి తోడు పాఠశాలలో ఏటా తరగతి నుండి చివరి తరగతి వరకు నిరంతరం తరగతులు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఈ గురుకులానికి పక్కనే ఉన్న ఆయిల్ మిల్లులు ఇష్టారీతిన కాలుష్యాన్ని వదులుతు న్నాయి. దీంతో గురుకుల విద్యార్థులు తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా బుధవారం వేదే తరగతి విద్యార్థులైన హర్షిత, నిహిత, ప్రియాంక, సాయిరూ పాతిమా అనే నలుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవగా.. జహీరాబాద్ కమ్యూనిటీ ఆసుపత్రిలో వారికి వైద్యం అందిస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పాఠశాలకు వాడనుంచి పెద్ద ఎత్తున కాలుష్యాన్ని వదులుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ పరిశ్రమల పాళ్లలో ఆయిల్ మిల్లులు, రబ్బరు పరిశ్రమ, మహీంద్ర పరిశ్రమకు సంబంధించిన కుటీర పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా నూనె తయారీ మిల్లులు వదులుతున్న పొగ భరించలేనంతగా ఉన్నదని విద్యార్థులు వాపోతున్నారు. ఇష్టపడైనా అధికారులు స్పందించే తక్షణమే ఆయా పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్య పట్ల చర్యలు చేపట్టాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.

తరచుగా కాలుష్యం వస్తోంది : విద్యార్థినులు

ఆయా పరిశ్రమల గొట్టాల నుంచి వస్తున్న వాయు కాలుష్యంతో పాటు బూడిద కూడా మా కళ్ళలోపై పడుతున్నది. దీంతో శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతున్నది. తరచూ అనారోగ్యానికి గురవుతున్నాం.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం : ఫ్రెసిపల్

నెల రోజుల నుండి ఆయా పరిశ్రమల నిర్వాహకులు తరచూ కాలుష్యాన్ని వదులున్నారు. దీంతో విద్యా ర్థుల శ్వాస తీసుకునేందుకు కూడా తీవ్ర ఇబ్బందుల పడు తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం.

రూ.10లక్షల నిధుల మంజూరీ పట్ల ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని హనుమాన్ దేవాలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినందుకు శ్రీ వీర హనుమాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్యను కూడా సన్మానించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం వల్ల ధన్యవాదాలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి బాధ్యత తీసుకుని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం నాయకులు పులగం శ్రీనివాస్, గాజుల రవి, పురం సతీష్, రమ్ము, కరుణేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

భారతినగర్‌లో ఏడేండ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి

- డివిజన్ కరపత్రం విడుదల చేసిన మంత్రి

నవతెలంగాణ- రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్ ఏర్పడి ఏడేండ్లు అయిన సంద ర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో కలిసి బుధవారం కార్పొరేటర్ డివిజన్ అభివృద్ధి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గడిచిన ఏడేండ్లలో 100 కోట్లు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఫెన్సింగ్ ఏరియాలో సుమారు 40 ఎండ్లుగా నివసిస్తున్న లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత మంత్రి హరీశ్‌రావుకే దక్కుతుందన్నారు. అదే కాక ఇంకా కాలనీలో అభివృద్ధి పనులకు సహకరించిన మంత్రి కే.టి.రామారావు, ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రభుత్వ విప్ గూడెం మహిపాల్ రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, టీఆర్ఎస్ కమిటీ సభ్యులకు, కాలనీ అధ్యక్షులకు కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఇలాగే భారత నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భర్త ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

సవాళ్ళను ఎదుర్కొని ధృడంగా నిలబడాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

సవాళ్ళను స్వీకరించని వ్యక్తి ఏమీ సాధించలేడని, సవాళ్ళను ఎదుర్కొని నిలబడాలని, ధృడంగా ఎదగాలంటే మరింత కష్టపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ డీజీ, ఇన్ఫిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఈటీఈ) అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. గుణశేఖర్ రెడ్డి ఉద్ఘాటించారు. 'హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల వార్షిక వేడుక 'ప్రమాణ 2023 శుభారంభ ఉగాది సంచిక'ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కోరుకున్న ఫలితాలను సాధించడానికి మరింత కృషి చేయాలని సూచించారు. మంచి భవిష్యత్తు కోసం కలలు కని, వాటిని సాకారం చేసుకోవడానికి నిర్విరామంగా పనిచేయాలన్నారు. పోలీసు అధికారిగా తాను ఎన్నో సవాళ్ళను స్వీకరించడం వల్ల మరెన్నో అవకాశాలు, విజయాలు తనను వరించాయంటూ పలు ఉదాహరణలను ఆయన వివరించారు. ప్రమాణ సంచిని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రమాణ సంచిక ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మెదటి బిస్ట్ సృజనాత్మక ఆలోచనను మరొకరితో పంచుకోవడానికి, ఎంచుకున్న రంగంలో రాణించడానికి, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పారు. చక్కగా ప్రణాళికలు రచించి, క్రమపద్ధతిలో పనిచేసి, విజయతీరాలను చేరుకోవాలని గీతం విద్యార్థులకు సూచించారు. గీతం హెదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు వార్షిక వేడుక ప్రమాణను ఆరంభించినట్లు ప్రకటించారు. ప్రమాణ-2023 చెర్మన్ డాక్టర్ వి.త్రినాథ రావు తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించడంతో పాటు మూడు రోజులు జరిగే కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థి సమన్వయకర్త ఎం. వేద ప్రజ్ఞారెడ్డి వందన సమర్పణతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.ఈ ప్రారంభోత్సవంలో చార్లెట్ ప్రియ చేసిన స్వాగత నృత్యం ఆహూతులందరినీ అలరించింది. ప్రారం భోత్సవం తరువాత, బ్రైజర్ హంట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, టోక్యో టౌన్ అనిమే మీట్ అస్, నడీనములను సుధరణ తెచ్చిన సాగిన కార్నివాల్, సంగీత నృత్య ప్రదర్శనలు జరి గాయి. గీతం సహాధ్యాపకురాలు శ్రీరామచంద్ర, వాకిత నాగయణులు తెలుగు-హిందీ పాటలతో ఉర్రూతలూగించారు.

ఎస్ఎఫ్ఐ 'టాలెంట్ టెస్ట్'ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 20న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని డీతశ్ రాకేష్, ఎంతశ్ నర్సింలు చేతుల మీదుగా బుధవారం కరపత్రం విడుదల చేశ

నవతెలంగాణ 3
మెదక్
గురువారం 16 ఫిబ్రవరి 2023

అటవీ నర్సరీలో రెండు లక్షల వెదురు కర్రల దగ్ధం

- సుమారు రూ.11 లక్షలు నష్టం

నవతెలంగాణ-చెల్పూర్రి

మండల పరిధిలోని అందుకుంటపల్లి గ్రామ శివారులో గల అటవీ నర్సరీలో ఉన్న రెండు లక్షల వెదురు కర్రలు బుధవారం దగ్ధమైనట్లు అటవీ అధికారి రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నర్సరీలో పని చేస్తున్న రమేష్ ఇంటికి వెళ్లి తిరిగివచ్చేలోపు అనుమానాస్పదంగా నిప్పు అంటుకొని కాలిపోయాయి. ఈ విషయాన్ని రమేష్ ఫారెస్ట్ డివిజన్ రేంజ్ అధికారి రవికుమార్‌కు చేరవేయగా.. ఘటన స్థలానికి చేరుకొని మెదక్ ఫైర్ ఇంజన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వారు ఘటనాస్థలిని పరిశీలించి మంటలు చల్లార్చి ప్రయత్నం చేయగా ఫలితం లేక పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పేట మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని విస్మరించాయని.. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో అన్ని కులాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పెద్దశంకరంపేట మండలంలోని గోపని వెంకటాపురంలో ఎస్సీఎఫ్ నిధులతో రూ.20 లక్షలు, ఎస్సీడీసీ వడ్డకం కింద రూ. 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, వెంకటి గ్రామంలో ఎస్‌ఎఫ్ నిధులతో రూ. 20 లక్షలు, వడ్డకం కింద రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గోపని వెంకటాపురంలో హైమాస్ట్ లైట్లు, ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మూర్తిపంతులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కోసం సువర్ణ అంజయ్య నాయకులు పున్నయ్య, రాంచందర్ తదితరులున్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం కర్ణాల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ వద్ద చేగుంట మండల నమస్తే తెలంగాణ విలేకరి చలపతి విజయలక్ష్మి కూతురు కమిళ్ల శ్యామ్‌ల నిశ్చితార్థ వేడుక బుధవారం జరిగింది. ఈ వేడుకకు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానుల శ్రీనివాస్, నర్సంపల్లి పోరం అధ్యక్షులు మంచి కట్ట శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రఘురాములు, నాయకులు భక్షి రమేష్, చక్రిక విలేకరులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని యస్.కొండాపూర్ గ్రామానికి చెందిన సుజాత, శ్రీశైలం యాదవ్ దంపతుల కుమారుడు మహేష్ యాదవ్ వివాహం సుకన్యతో జుటపల్లి జరిగింది. కాగా బుధవారం శ్రీశైలం యాదవ్ స్వగ్రామంలో నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఏఎంసి చైర్మన్ గంగా నరేందర్,వడ్డకం సిద్దిరాములు, మనోజ్,రంగారావు భాజపూర్ బిక్షపతి, చింతల నత్యనారాయణ,నాగరాజు, శివ,రాజాసింగ్, కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-నర్సాపూర్

సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బుధవారం సేవాలాల్ జయంతికి వచ్చిన గిరిజనుల కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గంలోని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిజాంపేటలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కురుమ సంఘంలో బుధవారం సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు చేతుల మీదుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కంటి చూపు సరిగా కనిపించని వారికి కంటి శస్త్ర చికిత్సలు చేసి కళ్లద్దాలు కూడా అందజేస్తున్నారన్నారు. దాదాపుగా రెండు కోట్ల మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, ఇన్చార్జి ఎంపీ డీఒ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఉపసర్పంచ్ బాబు, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై. వెంకటేశం, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నాగరాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజు, చాట్ల మొండ్రి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ దరఖాస్తులకు 22 చివరి తేదీ..



నవతెలంగాణ-రేగోడు

2023-24 సంవత్సరానికి గాను మోడల్ స్కూల్ ప్రవేశ లకొరకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు చివరి తేదీ ఈనెల 22 వరకు గడువు ఉందని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.

సేవాలాల్ జయంతి సందర్భంగా వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-చెల్పూర్రి

సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా బుధవారం మాసాయి పేట మండల పరిధిలోని రామంత పూర్ తాండాలో బీజేపీ మండలా ధ్యక్షుడు పావన్న గారి వెజుగోపాల్, బూత్ కమిటీ అధ్యక్షులు కేతావత్ శీను నాయక్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ వాలీబాల్ పోటీలకు కావాల్సిన మెటీరియల్, వాలీబాల్‌తో పాటు నెట్‌లను వారు ఉచితంగా డొనేట్ చేశారు. ఈ టోర్నమెంటులో 16 జట్లు పాల్గొన్నారు. టీతీడి నవీన్ కళ్యాణ్ ఈ పోటీలను నిర్వహించారు. గెలిచిన వారికి ప్రథమ బహుమతిగా పదివేలు, ద్వితీయ బహుమతిగా ఐదువేల రూపాయలు అందజేశారు.

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో మౌలిక వసతుల పర్యాటన

నవతెలంగాణ-చెల్పూర్రి

సేవాలాల్ జయంతి సందర్భంగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీపీఎస్ రామంతపూర్ తండా పాఠశాలలో మూత్రశాలలను, వాటర్ ఫిల్టర్‌ను మరమ్మ తులు చేయించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యాభివృద్ధికి ఏ విధమైన ఆటంకం కలగకుండా జిఎంఆర్ వరలక్ష్మి మేనేజర్ వెంకటరమణ, వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస సహకారాలు అందించడానికి ముందు ఉంటామన్నారు. రామంతపూర్ తండా సర్పంచ్ ఏకేం, ఎంపీటీసీ సోని, శ్రీనివాస్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్‌కుమార్, ఉపయ్ శ్రీ శాంతి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో మంచి భవిష్యత్..

నవతెలంగాణ-నర్సాపూర్

వదో తరగతి పూర్తయిన తర్వాత పాలిటెక్నిక్ చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయులు వి.కాశీనాథ్ వి శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించి చదో తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రయోజనాలను వివరించారు. పాలిటెక్ చదివితే మూడు సంవత్సరాల్లోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అవేధంగా బీటెక్ సెకండ్ ఇయర్‌లో డైరెక్ట్ గా ప్రవేశం పొందవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వచ్చే ఏడాది నుంచి సెలవు దినంగా సేవాలాల్ జయంతి

- రూ.కోటితో గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నర్సాపూర్

నేరుంట

కౌడిపల్లి

చిన్నశంకంపేట

నిజాంపేట

హవేలీఘనపూర్

నవతెలంగాణ-నర్సాపూర్

వచ్చే ఏడాది నర్సరుగు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటిస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో 284 సేవాలాల్ జయంతిని మదన్ రెడ్డి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కువ లేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలోనే రూ.50 కోట్లతో గిరిజన తండాల్లో సీసీరోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజన తండాలకు బీ.టి రోడ్ల నిర్మాణానికి రూ.134 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రూ.82 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణం లో కోటి రూపాయలతో గిరిజన కమిటీ హాల్ ను నిర్మించి నన్ను తెలిపారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా బదు లక్షల విరాళాన్ని ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. సేవాలాల్ మహారాజ్ ఉడుగు జాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా పురస్కరించుకొని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు గిరిజన వేషధారణ ధరించి సాంస్కృతిక కార్యక్ర మాలు చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. అంతకుముందు పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజనులు చేపట్టిన భారీ ర్యాలీని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించి గిరిజనులతో కలిసి నృత్యాలు చేశారు. ఈ ర్యాలీ ప్రధాన రోడ్డు గుండా సేవాలాల్ మహారాజ్ దేవాలయం వరకు కొనసాగింది. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ వేదవతి రెడ్డి, మెదక్ డిడిఓ కే పోరాం నాయక్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జెడ్పీటీసీ బాబ్యా నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆళోళ గౌడ్, శ్రీధర్ గుప్తా, రాష్ట్ర యువ నాయకులు రమేష్ నాయక్, ఎం ఈఓ బుగ్గా నాయక్, శత్రు నాయక్, సామ్యా నాయక్, రామచందర్, పెంటూయాయక్, శివాజీ నాయక్ పాల్గొన్నారు.

చేగుంట : సమాజానికి సాత్విక బోధనలు అందించి ప్రజలను మేల్కొల్పిన మహనీయుడు సాంత్ సేవాలాల్ అని మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చేగుంటలో జరుగుతున్న సంత్ సేవాలాల్ 284 జయంతిలో ఎంపీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అలాగే హైదరాబాదులో రూ.20 కోట్లతో బంజారాలకు భవనం కట్టించిందన్నారు. తండాల ను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియో జకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వాఖ్యలు దురదృష్టకరమని, నమస్తే జీవకోటికి మాతృరూపం (తల్లిగా) చెలిసిన అమ్మ భవనం గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించొద్దని బంజారాలకు ఆయన బోధించారన్నారు. ఎంపీ మానుల శ్రీనివాస్, నర్సంపల్లి పోరం అధ్యక్షులు మంచి కట్ట శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, నాయకురెడ్డి, ఎంపీ టీసీ అయితే వెంకటలక్ష్మి రఘురాములు, లతా నందం, భక్షి రమేష్, హెూలీశు, సర్పంచులు కారం బోడు మోహన్ రాథోడ్, కాలవకొత్త సాంతి శ్రీనివాస్, జంకి, మాలి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టాలిన్ నర్సింలు, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి : నర్సాపూర్ నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధికి శాయశక్తులు కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. కౌడిపల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని బంజారీలతో నృత్యం చేశారు. కొత్తచెరువు తాండాలో గిరిజనులు నిర్విస్తున్న జగదాంబ ఆలయానికి ఎమ్మెల్యే సొంత డబ్బులు ఖర్చుతో పాటు రూ.20 లక్షలు మంజూరు చేయించి ఆలయం వరకు సీసీరోడ్డు నిర్మాణం, 7 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని తాము ఇచ్చారు. ఆనంతరం ఆలయం వద్ద పూజలు చేసి మూడు కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీగా వచ్చి కౌడిపల్లి బస్టాండ్ వద్ద 25 పీట్ల గజమాలతో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పూలమాల వేశారు. నర్సాపూర్ డివిజన్‌లో బంజారీలకు 84 కోట్లతో సీసీ రోడ్డు నిర్వించామన్నారు. గిరిజన తండాలలో అందరూ మెచ్చేలా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ రాజు నాయక్, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, టీబర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా, ఎంపీడీవో శ్రీనివాస్, ఆసిల్దార్ కమలాక్షి, విద్యుత్ ఎడి దశరథ్, సర్పంచ్ పద్మ దుర్గు ఎంపిటిసి సునీత కిషన్ నాయక్ ఉపర్సింగ్ మహేష్ నాయక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రామా గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ రిన్సింరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నిజాంపేట : మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో మహారాజ్ సేవాలాల్ 284వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఇద్దెకుట్ట తాండా, నగరం తాండా, కానింపూర్ తాండా, వెంకటాపూర్ తండా, షాకర్ వల్లి తాండా, బచ్చురాజుపల్లి తాండాలోని బంజారాలు బుధవారం నిజాంపేట కొత్త బస్టాప్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలువేరి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వర్య దేవేందర్ రెడ్డి హాజరై బంజారా మహిళలతో డ్వాక్రాలు చేసి పలువురిని ఆకర్షించారు. తొట్టి ప్రజలను చేసి కేక కట్ చేశారు. ఆనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలం గాణ ఏర్పడిన తర్వాత బంజారాలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని సేవాలాల్ జయంతి పండుగలను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మందిరాన్ని కూడా నిర్విస్తామని హామీ ఇచ్చారు. నిజాంపేట మండల బిలేక రులకు ఇండ్ల స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామన్నారు. మండల కేంద్రంలో కూడా సేవాలాల్ మంది రం కోసం ఒక ఎకరం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. నగరం సర్పంచ్ గేబ్బింగ్ మాట్లాడుతూ.. మమ్ములా గౌరవించి మా సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరైనందుకు ఎమ్మెల్యే వర్య దేవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచులు పోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి మాట్లాడుతూ.. నిజాంపేట మండలాభివృద్ధికి ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వర లోనే కాలేశ్వరం కాలువల ద్వారా మండలానికి నీళ్ళు వస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, కే వెంక టాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పవ్వుల కిష్టారెడ్డి, వెంకటాపూర్ దయాకర్, వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్, ధరావత్ రామచందర్, జెడ్ వెంకట స్వరంచ్ అయిత్ కుమార్, తిప్పగగుల్ల యాదగిరి, వెంకటాపూర్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

చుక్కేపురంపూర్ : సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చౌరస్తా వద్ద సుల్తాన్ పూర్ తాండా గ్రామానికి చెందిన గిరిజనులు ప్రమఖ్యంగా స్త్రీ లీగ వచ్చి సర్పంచ్ రేణుక రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం నాయకులు,మహిళా తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకంపేట : సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గజ్వేలపల్లి తాండా, గెడిల్లతాండాలో జరిగిన ఉత్సవాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంగాదేవి యాదవరావు, గోపాల్ నాయక్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, జంగరాయి పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాగా రెడ్డి, సుధాకర్ నాయక్, వడ్ల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రమేష్, లక్ష్మణ్, సోమ్లి నాయక్, బాలు, ఇమ్మడి నరేష్, పోతరాజు సాయి, వరుశరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి10 లోపు కలెక్టరేట్ భవనాన్ని పూర్తి చేయాలి

నవతెలంగాణ-మెదక్‌టౌన్

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మార్చి 10 నాటికి పూర్తి చేయాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను, ఏజెన్సీలను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్టాపిక సంస్థల ఆదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పరిషత్ సీఈ చైర్‌పర్సన్ రావు ఖ్య మునిసిపల్ చైర్మన్ చంద్రప్రకాష్, సంబంధిత అధికారులతో కలిసి బొరంగాబాద్ శివారులో నిర్మిస్తున్న బడిఓసి. భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు సమయం, డబ్బు వృథాకాకుండా ఆన్ని శాఖల కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా 33 ఎకరాల సువిశాలమైన ప్రాంతంలో రూ.59 కోట్ల వ్యయంతో జిడిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం నిర్విస్తున్నామన్నారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో పాటు యాసంగి పంట కోత దశకు వస్తున్నందున మార్చి రెండో వారంలోగా అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అధిక సంఖ్యలో కూలీలను పెట్టి వివిధ దశలలో మిగిలిపోయిన చిన్న చిన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆర్సి అంతర్గత సిసి రోడ్డ నిర్మాణాలు, మీడియన్, ప్రవేశ గోడ నిర్మాణం, పెయింటింగ్, విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. సి.సి.రోడ్డును రెసిడెన్షియల్ క్వార్టర్స్ వరకు పొడగించాలని అందుకు అవసరమైన నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షపు నీరు చక్కగా పారె విధంగా డ్రైనేజ్ నిర్వహణ ఉండా లని సూచించారు. భవన సముదాయంలో చక్కటి లాన్ ఏర్పాటు చేసి, డ్రిప్ సిస్టం ద్వారా వాటి నిర్వహణ కొనసాగిస్తూ ఆహ్లాద వాతావరణం కల్పించాలని ఉద్యాన శాఖాధికారి కాని సూచించారు. అదేవిధంగా పక్క ప్రభుత్వ పనుల ఏర్పాటు చేసి వేప, రావి వంటి నీడ నిచ్చే చెట్లతో పాటు పూల మొక్కలు పెంచాల్సిందిగా జిల్లా అటవీ అధికారికి సూచించారు. అదీలాబాద్ ఎస్‌ఈ వసంత నాయర్, డిఫ్యూటీ ఈఈ వెంకటేశం,ఎఇఇ నిర్వహణశాఖలు రమేష్ చాహా, డీఎఫ్ఓ రవి ప్రసాద్, ఉద్యాన శాఖాధికారి నర్సయ్య, మునిసిపల్ కమిషనర్ జానకిరామ్, డిఇ, ఆర్‌డిఓ, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామా గౌడ్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

విగ్రహం రామా గౌడ్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. పెద్ద శంకరంపేటలో బుధవారం రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో రామా గౌడ్ కుమారుడు వేజు గోపాల్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతా పాత్రికామిక సంస్థ మాజీ ఛైర్మన్, దివంగత విగ్రాం రామాగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామా గౌడ్ నిరంతరం ప్రజల కోసం తపన పడేవారన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరికీ తన వంతు ఆర్థిక సహాయం అందించేవారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 30 ఏండ్ల పాటు పెద్ద శంకరంపేట మండలాన్ని పరిపాలించారన్నారు. పేట మండల అభివృద్ధికి ఎంతగానో నిరంతరం కృషి చేసే వారన్నారు. ఆర్యావైశ్యకాల సైతం పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్వించారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. పెద్ద శంకరంపేటలో కూడా రెండు దేవాలయాలు ఆయన నిర్వించడం తో పాటు మండల పరిధిలోని ఆయా అన్ని గ్రామాలలో ఆలయాల నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేటలో రామా గౌడ్ కుమారుడు వేజు గోపాల్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతా పాత్రికామిక సంస్థ మాజీ ఛైర్మన్, దివంగత విగ్రాం రామాగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామా గౌడ్ నిరంతరం ప్రజల కోసం తపన పడేవారన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరికీ తన వంతు ఆర్థిక సహాయం అందించేవారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 30 ఏండ్ల పాటు పెద్ద శంకరంపేట మండలాన్ని పరిపాలించారన్నారు. పేట మండల అభివృద్ధికి ఎంతగానో నిరంతరం కృషి చేసే వారన్నారు. ఆర్యావైశ్యకాల సైతం పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్వించారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. పెద్ద శంకరంపేటలో కూడా రెండు దేవాలయాలు ఆయన నిర్వించడం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆలయాల నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎంతగానో నిరంతరం కృషి చేసే వారన్నారు. ఆర్యావైశ్యకాల సైతం పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్వించారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. పెద్ద శంకరంపేటలో కూడా రెండు దేవాలయాలు ఆయన నిర్వించడం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆలయాల నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎంతగానో నిరంతరం కృషి చేసే వారన్నారు. ఆర్యావైశ్యకాల సైతం పెద్ద శంకరంపేటలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్వించారని గుర్తు చేశారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడానిక

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం 16 ఫిబ్రవరి 2023

రైతు కుటుంబానికి రైతుబీమా ఒక వరం

నవతెలంగాణ-చుంచుపల్లి

రైతు కుటుంబాలకు రైతుబీమా పథకం ఒక వరమని సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఈ నెల 15 మస్తాన్ రాములు రైతు మృతి చెందడంతో ఆ రైతు సంబంధించి రైతుబీమా పథకంలో భాగంగా నామిని వివరాలను వ్యవసాయ శాఖ ఏఈఓ రాజేష్‌తో కలిసి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వింతల ఎల్లయ్య, వార్డు సభ్యులు తలారి సరిత, ముస్తాల శ్రీనివాస్, చెర్రాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖెగరం సత్యనారాయణ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ బాదల్, గ్రామ శాఖ అధ్యక్షులు తొట్ట యాదగిరి, మాజీ ఎంపీటీసీ వేదరాజుల చంద్రమ్మ, నాయకులు మంతిన బాల్ రెడ్డి, మంతిన శ్రీవేది రెడ్డి, బద్దిపడగ రామమోహన్ రెడ్డి, తలారి కనకయ్య ముస్తాల ఎలీషా, గ్రామ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బండ ప్రకాష్‌కు డిప్యూటీ చైర్మన్ పదవి ఇవ్వడం హర్షణీయం

నవతెలంగాణ -చుంచుపల్లి

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్‌ను నియమించినందుకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా జనగామ జిల్లా కేంద్రానికి బండ ప్రకాష్ రావడంతో ఆయనకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఉమ్మడి మద్దూరు దూస్పిన్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి సాగర్ ముదిరాజ్ సాగరం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌కు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గాగిల్లాపూర్ సర్పంచ్ బొట్ల భృత్యవేణి చంద్రమౌళి అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థిలే ఉపాధ్యాయులై తమతోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయుడిగా సురేందర్, మరి కొంత మంది ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నందిని యాదగిరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లాటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బోజ శీతారాములు, గడీల శ్రీకాంత్, చిలువేరు పద్మ, పెద్ది శారద, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింలు, సీఆర్పీ తిరుపతి తదితరులు అభినందించి బహుమతులు అందజేశారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-తొగుట

బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం మల్లసాగర్ ముంపు గ్రామం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని ఏడుగడ్డ కిష్టాపూర్ మధిర గ్రామం ఎస్సీ తండా, పల్లెపహాడ్ మధిర గ్రామం నగర తండాలో సంత్ సేవాలాల్ 284 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎఫ్‌సీఐ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,ఎమ్మె ల్సీ డాక్టర్ యాదవరెడ్డిలు పాల్గొన్నారు. ఈ నంద గ్రంగా వారు మాట్లాడుతూ లంబాడి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి జరుపుకోవడం ఆర్షణీయం అన్నారు.వారి ఆకాంక్షకు అనుగుణం గా ఉత్సవాలను కలిసి మెలసి జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డి,గజ్వేల్ మండల గిరిజన అభ్య క్షులు రమేష్ నాయక్, తిరుపతి, రవి నాయక్, మహేందర్, కర్టర్ సింగ్ తదితరులు ఉన్నారు.

97 ఏళ్ల వృద్ధుడికి అరుదైన ఆపరేషన్

నవతెలంగాణ-చుంచుపల్లి

అరుదైన ఆపరేషన్లకు పేరుగాంచిన చుంచుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బుధవారం 97 ఏళ్ల వృద్ధుడికి మరో అరుదైన హైడ్రో సిల్‌తో పాటు పెర్కుటాస్ ఆపరేషన్ను విజయవంతంగా పూర్తి చేసి మరోసారి తన ఖ్యాతిని పెంచుకుంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు.. చుంచుపల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఆమీర్ అలీ (97) గత కొన్నేళ్లుగా హైడ్రోసిల్, పెర్కుటాలతో బాధపడుతున్నాడు. దీని చికిత్స నిమిత్తం ఆసుపత్రుల్లో తిరుగుతూ మందులు వాడుతున్నప్పటికీ కావడంతో చుంచుపల్లి ఏరియా ఆసుపత్రిలో చేరాడు. బుధవారం డా.హేమరాజ్ సింగ్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది గంటి పాటు శ్రమించి ఆపరేషన్ను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమీర్ అలీ ఆరోగ్యం గా ఉండగారు. వృద్ధకి కుటుంబ సభ్యులతో పాటు మిగతా రోగులు డా.హేమరాజు సింగ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఆరోగ్యకి విభాగం శ్రీశాల, పలువురున్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని కూనవల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఎంఏఈ లకవత మానస మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో రదువుతోన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు ప్రభుత్వం వసతులు కలిపిస్తుందన్నారు. విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర రెడ్డి , ఎంపీటీసీ బాజాల జయలక్ష్మి ఎంపీడీవో కుమారస్వామి ,కార్యదర్శి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యమందజేత

నవతెలంగాణ-వెల్లంకి

మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన తీపూరాని రాజవ్వ జబీవల మృతి చెందగా బుధవారం గ్రామ యువకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తమవంతు సహాయంగా మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యమందజేశారు. యువకులు రావుల రాజు, కొంతటి జగన్, తీపురాని సంతోష్, లక్ష్మయ్య, రామలు, సదయ్య, ప్రశాంత్, హరికృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

తీగుల్ మండలం కల సాకారమయ్యేదెప్పుడో?

- రెండు వందల రోజులకు చేరుకున్న నిరాహారదీక్షలు
- కొనసాగుతున్న తిగుల్ మండల సాధన సమితి ఆందోళనలు

నవతెలంగాణ-జగదేవపూర్

జిల్లాలో ఎనిమిది, పది గ్రామాలతో కొత్త మండలాలు ఏర్పాటు చేసింద్రు. విస్తీర్ణం పరంగా, జనాభా ప్రకారం పెద్ద గ్రామాలను మండలం చేస్తలేరు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కొత్త మండలాలను చేయాలంటూ తీగుల్‌లో రెండు వందల రోజుల నుంచి రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారు. సుధాన్ పోరు స్ఫూర్తితోనే కొత్త మండలం సాధించుకుంటామని కరాఖండిగా చెబుతున్నారు. అన్ని పార్టీల నాయకులు మద్దతు ఇస్తున్నారు. తీగుల్‌ను మండలం చేయాలని కోరుతూ అన్ని పార్టీలు, యూత్ సంఘాలు కలిసి తీగుల్ మండల సాధన సమితి ఏర్పాటు చేశారు. ఆగష్టు ఒకటి నుంచి గ్రామంలో రాజీ నిర్వహించి రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. అనంతరం మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. విధి రూపొద్దే నిరసనలు చేపట్టారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్, మైసూర్ డీపీ జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి, కుల సంఘాల నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం పలికారు. అంతేగాక బాటన కాకుండా శాంతియుతంగానే దీక్షలు చేపడుతున్నారు. వంద రోజులకు తిగుల్ నుంచి కొండపోచమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. అమ్మవారికి మండలం కావాలని ముడువు కట్టారు. నూట యాభై రోజులకు ఆర్డీఓ, తహశీల్దారు కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. అంతకు ముందు గజ్వేల్ వల్లి తొర్రుపల్లి వంటా వార్పు చేపట్టారు. ఇలా ఎన్నో రకాలుగా నిరసనలు చేస్తున్నారు.

ఏదేక్ష క్రీరమే..

కొత్త మండలాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఆ సమయంలో జిల్లాలో నాలుగు గ్రామాలను కొత్త మండలాలుగా ప్రకటించారు. గజ్వేల్ నియోజకవర్గంలో మర్కుక్ ను మండలంగా చేయడంతో అదే సమయంలో తిగుల్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ మంత్రి హరీశ్‌రావుకు తీగుల్ గ్రామ ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. గజ్వేల్ వల్లి గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించడంతో సీఎం దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. అప్పటి నుంచి తిగుల్ మండలం చేయాలని కోరుతున్నారు. ఆఖరి జిల్లాల జిల్లాలో మరో రెండు కుకునూర్ పల్లి, భూంపల్లిలను కొత్త మండలాలుగా ఏర్పాటు చేశారు. అప్పటి నుండి తిగుల్ మండల సాధన సమితిని ఏర్పాటు చేసుకుని పార్టీలకు రిలే నిరాహారదీక్షలకు శ్రీకారం చుట్టారు.

ఉద్యమాలకు చిరునామా తీగుల్ గ్రామం

రాష్ట్రంలో ఏ ఉద్యమం ప్రారంభమైన ఆ ఉద్యమం తీగుల్‌లో వెంటనే ప్రారంభమవుతుంది. 2001లో తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాగానే అప్పటి వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉన్న నాయకులు టీఆర్ఎస్‌లో చేరి తెలంగాణ ఉద్యమ జెండాను ఎగురవేసి ఉద్యమ మెడక్ జిల్లాలోనే ఉద్యమ గ్రామమని తీగుల్ చరిత్రలో రికార్డు సంపాదించింది. అప్పటి నుంచి 2019 స్థానిక సంస్థల ఎన్నికల వరకు మూడు పర్యాయాలు తీగుల్‌లో టీఆర్ఎస్ తిరుగులేని పార్టీగా నిలబడింది. కొత్త మండలాల సమయంలో ప్రభుత్వం తీగుల్‌ను మండలం చేయకపోవడం వల్ల అధికార పార్టీకి గ్రామస్తులు దూరమయ్యారు. ప్రస్తుతం తీగుల్ ను మండలం చేస్తే మళ్లీ అధికార పార్టీ వైపు ఉంటామని గ్రామస్తులు చెబుతున్నారు. తీగుల్ గ్రామానికి రహదారి సౌకర్యం బాగానే ఉంది. చుట్టూ ముట్టు పన్నెండు గ్రామాలు తిగుల్ మండలం కావాలని కోరుతుంటున్నాయి.

ఎన్నికల బహిష్కరణకు సిద్ధం

తీగులను నూతనంగా మండలం చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి రెండు వందల రోజులు చేరుకుంటాయి. తీగులను మండలంగా ప్రకటించకుంటే రానున్న సాధారణ ఎన్నికలను బహిష్కరించేందుకు మండల సాధన సమితి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. గురువారం గ్రామంలో నిరసనలు చేపట్టనున్నారు. అలాగే మరోసారి కలెక్టర్‌కు వినతిపత్రం అందించి ఉద్యమ కార్యచరణకు శ్రీకారం చుట్టనున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావ్ స్పందించి మండలంగా ప్రకటించాలని కోరుతున్నారు.

ప్రజల ఆకాంక్షను గుర్తించాలి

తీగుల్ మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రెండు వందల రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావుకు వినతిపత్రం అందజేశాం. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన కార్యక్రమాలు చేపట్టాం. కొండపోచమ్మ వరకు పాదయాత్ర చేసినం. ప్రజల ఆకాంక్షను గుర్తించి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

– భానుప్రకాష్ రావు, సర్పంచ్

మండలంగా ప్రకటించాలి

మాది తీగుల్ గ్రామం. జగదేవపూర్ మండలంలోనే పెద్ద గ్రామం. సుమారు ఐదు వేలకు పైగా జనాభా ఉంది. మండల వ్యవస్థ ఏర్పాటు అవుడే మండలం కావాల్సి ఉండగా కాలేదు. మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి తిగుల్ ను మండలంగా ప్రకటించాలి.



– కె.భూమయ్య, తీగుల్ మండల సాధన సమితి సభ్యుడు

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి

నవ తెలంగాణ-సిద్దిపేట

'మందిరిస్తే తెలంగాణ.. హరిత తెలంగాణ పూర్తయింది. ఇక ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పని చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖానను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, డీఎం అండ్ హెచ్వో డాక్టర్ కాశీనాథ్‌తో కలిసి రాష్ట్ర ఆర్థికవైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణులకు పంపిణీ చేసేందుకు ముద్రించిన ఐరిటేషన్ కార్డులను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతంలోని పేదలకు ఉచిత నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరమ్మ కాలనీలో పట్టు పరిశ్రమ కోసం కేటాయించిన భవనం నిరుపయోగంగా ఖాళీ బంగ్లాగా మారిందని, ప్రజల వైద్య సేవల కోసం తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. బస్తీ దవాఖానాల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. 158 రకాల మందులు, 133 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తారన్నారు. ఆదివారం కూడా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వని చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో మంత్రి హరీశ్‌రావు సహకారంతో రూ.10 కోట్లతో 76 కొత్త హెల్త్ సబ్ సెంటర్లు, 90 హెల్త్ సబ్ సెంటర్లకు మరమ్మతు చేశామన్నారు. అంతకు ముందు 17వ వార్డులో నెహ్రూ పార్క్ సమీపంలో కార్మిక సంఘ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు రాజనర్సు, మల్లికార్జున్, సత్తన్న, విజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

సిద్దిపేట ప్రజలే నా బలం

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నాదు ఉద్యమానికి నేడు అభివృద్ధికి మార్గదర్శనం. ప్రజలే నా ఐలం. నా శ్వా' ఈ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో నీలకంఠేశ్వర ఆలయం ప్రాంగణంలో సమాజం వారు నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల క్రమ పరిణామ ఈ ధ్యానమందిరం భవనమన్నారు. నీలకంఠ సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉంటారన్నారు. ప్రభుత్వ సహకారంతో పాటు సమాజ సభ్యుల కృషితో అలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. కోమటి చెరువును పర్యాటక కేంద్రంగా, రంగనాయక చెరువును రూ.100 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామన్నారు. సిద్దిపేట అభివృద్ధిని ట్రస్టీలక కొందరు మాటలు అంటున్నారని తెలిపారు. సహాయం కోసం వచ్చిన వారికి కాయ అనకుండా సేవ చేసే అదృష్టం ఇవ్వాలని ప్రతిరోజు దేవున్ని ప్రార్థిస్తానని చెప్పారు. కంటి వెలుగు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని, ఉచితంగా కంటి వైద్య పరీక్షలు పొందండని సూచించారు.

సేవాలాల్‌కు నివాళి

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, సేవాలాల్ మహారాజ్ సేవలను మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. వ్రతి గిరిజన గ్రామ పంచాయతీకి భవన నిర్మాణం కోసం రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్‌లో రూ.2 కోట్లతో బంజారా భవన్ నిర్మిస్తున్నామన్నారు. రాబోయే నెల రోజుల్లో పోడు భూములకు పట్టాలు అందిస్తామన్నారు. పట్టణంలోని 2వ వార్డు లో కెమిస్ట్ డ్రగ్గిస్ట్ భవన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేటలో అన్ని కులాలను గౌరవించి స్థలం ఇప్పించి భవనాల కట్టించామని, 15 సంవత్సరాల క్రితం ఎల్‌ఐసి ఎజెంట్లకు, 10 సంవత్సరాల క్రితం ఆర్ఎంపి లకు ఇలా అన్ని సంఘాలకు భవనాలను కట్టించామని అన్నారు. భవిష్యత్తులో ఏ జిల్లాలోనైన అధికారులు ఉదీశ్వహరణగా ఇబ్బంది పెడితే నా దగ్గరికి రండి అని, సంఘర్ష మద్దతు ఇస్తా అని తెలిపారు. రాష్ట్రంలో ఆకలి కేకలు లేనని, కరువు కాటకాలు లేవని, దక్షిణ భారతదేశానికి మొత్తానికి అన్నం పెట్టే విధంగా రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని అన్నారు. తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్ పర్సన్ మంజుల రాజనర్సు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కుర్మలపై నిబద్ధత కలిగిన నాయకుడు సీఎం కేసీఆర్

- ఎఫ్‌సీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-చుంచుపల్లి

గొల్ల కుర్మల పట్ల నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు సీఎం కేసీఆర్ అని అటవీశాఖ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ వైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాములవర్తి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న కుర్మ సంఘం భవనానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, ఇద్దీపల్లి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హరిపంతులుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో సబండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు సిలివేరి కృష్ణగౌడ్, వార్డు సభ్యులు గజ్జేవ్,మాజీ ఎంపీటీసీ రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్ తంకొక్కుల రాములు, ఎస్ఎంసీ వైర్మన్ చిన్న బోయిని మల్లేష్ , సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉట్టు సుధాకర్,బాలస్వామి, మేర వెంకటేష్, చెక్కర్ రాములు, చంద్రం, చిన్న బోయిని లక్ష్మడ్, మేకల శ్రీనివాస్, కుర్మ సంఘం నాయకులు బొమ్మ యాదగిరి , బొమ్మ సాయిలు, బొమ్మ వీరయ్య ,బగ్గ లక్ష్మయ్య, కొమురయ్య, స్వామి ,కుమార్ (ప్రభాకర్), అశోక్, కనకరాజు ,మల్లయ్య ,నత్తయ్య ,స్వామి కృష్ణ ,తదితరులున్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న మున్సిపల్ పాలకవర్గం

- గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తుందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం కోసం వారం రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వం ఇవ్వదివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మున్సిపల్ ప్రజలను ఇబ్బందులకు నెట్టినట్లు అనిపిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లో మున్సిపల్ పాలకవర్గం నెలకొన్న ముసలమును పరిష్కరించడంలో పార్టీ అధిష్ఠానం పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు అవిశ్వాసం విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్, రోడ్డు మురికి కాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న వారిని పట్టించుకోని పాలకవర్గం ఇవ్వడం అవిశ్వాసం పేరుతో డ్రామాలాడుతున్నదన్నారు. మున్సిపల్ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ, లేదా స్పెషల్ అధికారి నియమిస్తారా అనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. నంగునూరు మండలం సిద్దన్నపేట, భాతా గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ ల అధ్యక్షతన బుధవారం పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత డిసెంబర్ నెలలో వెల్లించిన 140 మంది లబ్ధిదారులకు కోడి పిల్లలను అందించారు.ఒక యూనిట్ కు రూ.1850 గాను సబ్సిడీ రూ.1250 పోను లబ్ధిదారులు కేవలం రూ.600 చెల్లిస్తే 25 కోడి పిల్లలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ దళ దశమంత రెడ్డి, మాజీ ఎంపీపీ జాన (శ్రీకాంత్ రెడ్డి ఎంపీటీసీ బెదురు తిరుపతి, పోస్టెల్ వైర్ కోల రమేశ్ గౌడ్, పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జగడి కుమార్ రెడ్డి, పశువైద్యాధికారి వేముగొప్పాల్, సీఏంఓ పాప,నరేష్, బాలరాజు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువకులు క్రియాశీలకంగా పని చేయాలి

- మెడక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట

పార్టీ కోసం యువత క్రియాశీలకంగా పని చేయాలని మెడక్ ఎంపీ, టీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం తొగుట మండల టీఆర్ఎస్వి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా యువకులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అర్హమయ్యే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీలో యువకులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

జాలిగామలో బీజేపీ కార్నర్ మీటింగ్

నవతెలంగాణ -గజ్వేల్

ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం గజ్వేల్ మండలం లో జాలిగామ శక్తి కేంద్ర ఇన్చార్జి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల ఆశోగౌడ్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బుత అధ్యక్షులు నాగరాజు మహేష్ నవీన్ వీగోడ్ గజ్వేల్ మండల ఇంచార్జ్ రాంరెడ్డి గారు జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, పేర్ల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వినర్ సాయిబాబా, కో కన్వినర్ లు ఎల్లంది సురేష్ బండార్ మహేష్, పట్టణ అధ్యక్షుడు మధుసుదన్ మండల ప్రచారకార్యదర్శి వెంకటేష్ గౌడ్ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు పొన్నాల పద్మ పట్టణ ప్రధాన కార్యదర్శి సిందాల శ్రీనివాస్ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు మాశ్యంటి ఏగోండ నాయకులు మహేష్ నవీన్ రమేష్ గౌడ్ మదు అనిల్ చందు మహిళలే వంశీ తదితరులు పాల్గొన్నారు

ఏరియా ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ అందజేత

నవతెలంగాణ-చుంచుపల్లి

చుంచుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వ్యాక్సిన్లు, ఔషధాలను భద్రపరిచేందుకు సుమారు లక్ష రూపాయల విలువ చేసే రిఫ్రిజిరేటర్‌ను ఆంగ్లో అమెరికన్ టీచర్ మహమ్మద్ సుల్తానా బుధవారం రిఫ్రిజిరేటర్ అందజేశారు. మహసుపేవే మాధవ సేవగా భావించి ఆసుపత్రికి తమవంతు సహకారం అందించాలని ఆమె దాతలను కోరారు. మహమ్మద్ సుల్తానాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ ప్రత్యేకంగా అభినందించారు. రాయపోల్ ప్రెస్ క్లబ్ మండలాధ్యక్షుడు పట్టార జ,సున్నపుంద సేవకులు మహమ్మద్ ఉమర్,ఆసుపత్రి సిబ్బంది, పలువురున్నారు.

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి హాజరు కావాలని వినతి

నవతెలంగాణ-నంగునూరు

ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలలో ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అందరివాడన్నారు. సబ్బండ కులాలకు అన్ని వర్గాలకు చెందిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే జరపాలని కోరారు. సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు,నాయకులు కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, దమ్మగళ్ల భిక్షపతి, గండిపల్లి సంతు, దేవులపల్లి నితిన్ పాల్గొన్నారు

బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ గ్రామాలు

నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో స్వచ్ఛ గ్రామాలుగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో రూపు దిద్దుకుంటున్నాయని పాతూరు సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు అన్నారు. బుధవారం మండలంలోని పాతూరు గ్రామంలో ఈసీఎస్ నిధుల రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం గ్రామస్థుల సమిష్టి సహకారంతో ముందుకు సాగుతున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు,తదితరులున్నారు.

పోరెడ్డిపల్లిలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని పోరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ రాజు, సర్పంచ్ తిరుపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. పశువులకు వ్యాధులు సోకినట్లయితే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, వార్డు సభ్యులు మంద వెంకన్న, అనంతరం రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణీ

నవతెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ ఆధ్వర్యం లో నిరుపేద కుటుంబానికి చెందిన లోహిత వివాహానికి వెలిశాల పోషినాధం- పద్మ సహకారంతో పుస్తె మట్టెలు, చీర అందజేశా మని అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి చకిలం రవి, ట్రెజరర్ బూరుగు వేణుగోపాల్, పి ఆర్ ఓ అయిత శంకర్ , వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, కార్యదర్శి కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ తిమిశెట్టి విజయలక్ష్మి, యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, ఇల్లెందుల నాగేందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవ్ పూర్

జగదేవ్ పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వడ్లకొండ ధర్మయ్య కుటుంబానికి జగదేవ్ పూర్ మండల రజక సంఘం తరపున బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు తిమ్మాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, ఎడపల్లి వెంకటయ్య, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు అక్క రాజు కనకయ్య, అక్కరాజు రాజయ్య, రసం కరుణాకర్, వడ్లకొండ రవి, రాచమల్ల పాండు, వడ్లకొండ కిష్టయ్య అక్కరాజు వెంకటయ్య, వడ్లకొండ మహేష్, వినయ్ కుమార్, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాలపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ -గజ్వేల్

ప్రజలకు అందుబాటులో ఉంటూ... మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ షేక్ ష హానాజ్ సమీర్ దృష్టి పెట్టారు. 2018 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి తొలిసారిగా కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి 20 స్థానాల్లో పోటీ చేయగా ఒక 13 వ వార్డులోనే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. వార్డు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిపోయారు. వార్డులోని నివసిస్తూ ప్రజల సమస్యలను తక్షణంగా పరిష్కరిస్తున్నారు. వార్డులో ముఖ్యమైన మౌలిక సదుపాయాలు నిధులు వచ్చేవరకు ఆలస్యం అవుతుందనుకున్న వాటికి సొంత డబ్బులతో పనులు చేయించారు. అలాంటి పనులు వార్డులో చాలా వరకు ఉన్నాయి. వార్డులో 65 లక్షల నిధులతో మహతి స్కూల్ నుండి రాజిరెడ్డిపల్లి వరకు సిసి రోడ్, మరో 15 లక్షల నిధులతో మురికి కాలువ నిర్మాణం చేపట్టారు. 3 లక్షల నిధులతో మెయిన్ టెన్స్ నేస్ నిధులతో 10మురికి కాలువలు పై స్లాబులు వేయించారు. లక్ష రూపాయల సొంత ఖర్చులతో కెనరా బ్యాంకు, ఎస్బిఐ బ్యాంకు, రుచి బేకరీ, మంజీరా స్కూల్ గల్లీ ర్యాంపులను ఏర్పాటు చేశారు. సొంత డబ్బుతో కూలిపోయిన మురికి కాలులకు మరమతులు చేయించారు. సొంత డబ్బుతో పాటు మున్సిపల్ నిధులతో వార్డులో పలుచోట్ల రోడ్డుకు

మొరము వేసి రోడ్లు శుభ్రం చేశారు. పట్టణ ప్రగతి భాగంగా వార్డులో ఉన్న ముళ్లపదలు చెత్తను తొలగించారు. వార్డులో 55 కరెంటు పోల్స్ ఏర్పాటు చేసి 20 జంక్షన్లో పెద్ద స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు లైట్లు వార్డులో ఏర్పాటు చేశారు దీంతో వీధి దీపాల తో వార్డులో విద్యుత్ దీపాల కళ వచ్చింది. వార్డులో పలుచోట్ల రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలు అదేవిధంగా ఇండ్లపై ఉన్న ప్రమాదకరమైన పోల్స్ వైర్లను తొలగింపుకు చర్యలు చేపట్టారు. పిడిచెడు రోడ్డులో బట్టర్ ఫ్లై లైట్స్ అలాగే సైడ్ పోల్స్ కు మెయిన్ లైట్స్ బిగించడం జరిగింది. మొట్టమొదటిగా 13వ వార్డులోనే అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేయడానికి కౌన్సిలర్ ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే పూర్తి చేయించారు. వార్డులోని అంగన్వాడిలా పరిరక్షణతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మెడికల్ కిట్లను అందించారు. కోవిడి సమయంలో చాలామంది పేదలకు నిత్యవసర వస్తువులు, బియ్యం కూరగాయలు అందించారు. ఇదిలా ఉండగా ఇటీవల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 23 కోట్ల నిధులు మంజూరు గాక ఇందులో 13 వ వార్డుకు కోటి పన్నెండు లక్షల నిధులు అంతర్గత సీసీ రోడ్లకు మంజూరయ్యాయి.

అభివృద్ధే ప్రధాన లక్ష్యం

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో వార్డు అభివృద్ధి జరుగుతుంది. మున్సిపల్ నిధులు అత్యవసర పనులకు వెంటనే మంజూరు కాకపోవడంతో సొంత డబ్బుతో కొన్ని పనులు చేయిస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం వల్ల ప్రజల అవకాశమిచ్చారు. మరో రెండు సంవత్సరాల్లో వార్డును మరింత అభివృద్ధి చేయిస్తా. ప్రజల అవకాశమిచ్చారు. రాత్రింబగలు ఆపదలో అందుబాటులో ఉంటా.

– షేక్ షహనాజ్ సమీర్, కౌన్సిలర్

మండల కేంద్రంలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ

కంటి వెలుగు కార్యక్రమంతో పెదల కళ్లల్లో వెలుగులు వస్తున్నాయని కోహెడ గ్రామ సర్పంచ్ పెర్యాల నవ్య దెవేందర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయితి కార్యాలయం వద్ద రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దెవేందర్‌రావుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, డాక్టర్ ప్రతిభ, ఆప్తాలజీ శ్యామ్, డీఈవో ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు అబ్బులు ఖదీర్, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, బండ జగన్, బొమ్మగాని శివకుమార్, పొన్నాల కవిత, ముంజ అశ్విని, గడ్డం రాజవ్వ, కందాల వెంకటేష్, తేలు స్వరూప, కార్యదర్శులు రఫీ, దెవేందర్, ఏఎస్ఎం మంజుల, సంగీత, జ్యోతి, ఆశా కార్యకర్తలు అశ్విని, కవిత, పద్మ, పుష్ప, లక్ష్మి, కార్యదర్శి రహీమ్, ఐకెపీ సీసీ రమేష్, సీఏలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

మంచి చేయాలనే ఆలోచన ఉండాలి

నవతెలంగాణ-మర్కుక్

మంచి చేయాలనే ఆలోచన, దృఢమైన సంకల్పం ఉంటే మార్గ దొరుకుతుందని, ఆ మార్గం కోసం అంగడికిష్టాపూర్ ఉపాధ్యాయులు నిత్యం అన్వేషిస్తున్నారని సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయపు పోషకాహార సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్, ట్రస్టు సభ్యులు నరేష్ బుధవారం రాగిజావ పంపిణీ చేశారు. విద్యార్థులు రాగి జావాను తాగేందుకు నోట్ బుల్ గ్లాసులను బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు ముద్రాతి బాల్ రెడ్డి అందచేస్తా నని ప్రకటించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హరిక,ఎస్ఎంసీ చైర్మన్ బాల్ రెడ్డి, వార్డు సభ్యులు కుమ్మరి కనకయ్య, యూత్ నాయకులు రాము గౌడ్,సుదర్శన్ గౌడ్,వివిలు కృష్ణ,నవీన,కృష్ణ వేణి,హామోసిన, మౌనిక, సరిత, విద్యార్థులు, తదితరులున్నారు.

యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని గొట్లమిట్ట గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాస్‌ను కోహెడ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ బుధవారం మండల కేంద్రంలో నియామక పత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించడం పట్ల సంతోషం వ్యకం చేశారు. తన నియామకానికి సహకరించిన సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, చింతకింది శంకర్, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, గూడ స్వామి, మంద కిష్టయ్య, చేపురి శ్రీశైలం, బైరి సుధాకర్, గర్రెపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

నవతెలంగాణ-చేర్యాల

రోడ్లు, భవనాల శాఖ జిల్లా విశ్రాంత ఈఈ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కొంగరి గిరిధర్,బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు యాట భిక్షపతి, ఏర్పుల మహేష్,వచ్చి మడ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్‌గౌడ్‌కు పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్‌గౌడ్‌కు ఇటీవల మాతృ వియోగం కలిగింది. బుధవారం మర్కుక్ మండలంలోని స్వంత గ్రామైన చేబర్తి లో తన నివాసంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత భక్తుల సౌకర్యార్థం మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ, కొమరవెల్లి దేవస్థానం వరకు సిద్దిపేట నుంచి ఈ నెల 18, 19న ఉదయం 5 గంటల నుండి 20 ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు సిద్దిపేట బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి 15 నిమిషములకు ఒక బస్సు చొప్పున రవాణా సౌకర్యం కల్పించబడుతుందని, భక్తులు సద్విని చేసుకోవాలని కోరారు. ఇవి కాకుండా రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతామని తెలిపారు. ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
6
సంగారెడ్డి
గురువారం 16 ఫిబ్రవరి 2023

అలీ కుటుంబానికి తన్వీర్ పరామర్శ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ అలీ సోదరుడు ఇటీవలే మృతి చెందాడు. కాగా ఈ విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ తన్వీర్ బుధవారం అలీ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలీ సోదరుడి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. జాకీర్, చంద్రయ్య, గజేష్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2023లో భాగంగా బుధవారం ఎస్బీఐ ఆర్ఎస్ఈటీఐ నుంచి ఏపీబీవీపీ రీజనల్ కార్యాలయం వరకు 2 కే వాకథాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఏపీబీవీపీ రీజనల్ మేనేజర్ ఎస్ఎల్ఎస్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం డి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కోసం బ్యాంకులు వనిచేస్తున్నాయని.. బ్యాంకింగ్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు జిల్లాలో ఆక్షరాస్యత క్యాంపులు నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. సంపాదించిన దాంట్లో ఎంతో కొంత పొదుపు చేస్తే ఆత్మనసర సమయంలో వినియోగపడుతుందని ఏపీబీవీపీ రీజనల్ మేనేజర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఈటిఐ బ్రాంచి అన్ని బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని సూరారం గ్రామ ప్రాథమిక పాఠశాలను బుధవారం డీఈఓ రమేష్ బాబు సందర్శించారు. పాఠశాల పనితీరు, విద్యా బోధన వంటి వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

కంటి వెలుగు గొప్ప వరం లాంటిది

నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాకరంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం గొప్ప వరం లాంటిదని అందోల్ ఎంఎల్ఏ దొగు బాలయ్య అన్నారు. బుధ వారం మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు, రాష్ట్రమైన అద్దాలను పంపిణీ చేస్తుందన్నారు. ప్రజలు అందరూ కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆందోల్ ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పోచయ్య, కార్యదర్శి సాయికుమార్, డాక్టర్ రవియా సుల్తానా, ఆప్తమాలజిస్ట్ బి. మహేందర్, ఏఎన్ఎం దుర్గారాణి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నడకుడిపేట

మతిస్థిమితం లేని వ్యక్తి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 13న సాయం త్రం 5.30 గంటల సమయంలో నడకుడిపేట పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఎదుట రోడ్డు పక్కన ఓ మతిస్థిమితం లేని వ్యక్తి స్నానం తప్ప పడిపాయి ఉన్నాడని 100కు సమాచారం వచ్చింది. దీంతో అక్కడికి చేరుకుని బాధితుడిని అంబులెన్స్ ద్వారా సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. చికిత్స పొందుతున్న అతడు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. కాగా మృతుని వయస్సు 30 నుంచి 35 మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా మృతుడు నడకుడిపేట పట్టణంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేవాడు తెలిసిందన్నారు. మృతదేహాం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో ఉన్నదన్నారు. ఎవరైనా అతడిని గుర్తుపడితే నడకుడిపేట పోలీస్ స్టేషన్‌కు గానీ, ఇన్‌స్పెక్టర్‌కు గానీ (8712656671) సమాచారం ఇవ్వాలన్నారు.

10లో 100శాతం ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-నడకుడిపేట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోల్కూర్, ప్రాథమిక పాఠశాల నికాంపూర్‌ను మండల విద్యాధికారి డి.అంజయ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కోల్కూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. 10వ తరగతిలో 100శాతం ఫలితాలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థి రంజిత్ గత 4నెలల నుండి పాఠశాలకు రావడం లేదని.. ట్రాక్టర్ నడిపిస్తున్నట్లు తెలిసింది. రేపటి నుంచి కచ్చితంగా పాఠశాలకు రావాలని ఫోన్ ద్వారా విద్యార్థికి హెచ్చరించారు. విద్యార్థులతో మని చేయిస్తే రూ.50 వేల వరకు జరిమానా విధిస్తామన్నారు. ప్రాథమిక పాఠశాల కోల్కూర్, నికాంపూర్ పాఠశాలలో తొమిమిదో ఎఫ్ఎల్ఎస్ పరీక్షించి అన్ని తరగతులలో తగిన సామర్థ్యాలు తీసుకురావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు భుజ్య శివకుమార్, హెచ్ఎలు, సీఆర్పి రాజేశ్వర్, నాగేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుసుమ పంట సాగు పరిశీలన

నవతెలంగాణ-కోహీర్

కోహీర్ మండలం కవేలి గ్రామంలో రైతు మహేరుద్రప్ప సాగు చేస్తున్న కుసుమ (ISF-764) రకాన్ని కోహీర్ స్థానిక నసేయ వ్యవసాయ సంచాలకులు విజ్ఞప్తి బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూనె గింజల పంటల ప్రోత్సాహంలో భాగంగా కుసుమ పంట విరుసంరక్షణ విత్తనాలను డివిజన్ వ్యాప్తంగా 500 ఎకరాలకు కేటాయించామన్నారు. ఈ విత్తనం అధిక దిగుబడినిచ్చే రకం, నీటి ఎద్దడిని తట్టుకునే రకం, తొందరగా కోతకు వస్తుందన్నారు. నీటి ఆధారంగా సాగు చేస్తే ఎకరానికి 9 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. సందర్భవలో భాగంగా పంటలో పెసునంత ఉనికి గమనించి దామన్నారు. దీని నివారణకు గాను పిప్రోనిల్ 2ఎం.ఎల్/ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే కాయ తొలుచు పురుగు ఉనికి కూడా గమనించామని.. దీని నివారణకు ఇమామ్‌క్టిన్ బెంజోయేట్ ఎకరానికి 90 గ్రా. నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం పంట పూ త దశలో మధ్యకే ఎకరానికి ఒక కిలో పిచికారీ చేస్తే.. గిం జ గట్టిపడి అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. స్థాని క వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, గ్రామ రైతు సమ న్వయ కమిటీ అధ్యక్షుడు యాదవరెడ్డి రైతులు ఖలీల్, రాఘవేందర్‌రెడ్డి రాజు, మోగులయ్య శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-కొమురవెల్లి

జెడ్పీహెచ్ఎస్ కొమురవెల్లి పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. దీంతోపాటుగా షెరుక్ ఖాన్, ప్రధానోపాధ్యాయురాలుగా నరెడ్డి మాన్విత, ఎంతఃకరణ డీ.రుషితో పాటు సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా వలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రథమ బహుమతిగా శ్రీతి (బయోసైన్స్), ద్వితీయ బహుమతిగా పేర్ని వాణి (సోషల్ స్టడీస్), తృతీయ బహుమతిగా పాశం చాలక్ష్మన్(తెలుగు) బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మందాల బాలు పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు.

మొక్కలు నాటారు.. సంరక్షణ మరిచారు

- ఎండుతున్న హరితహారం మొక్కలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పటేల్‌పల్లి

గ్రామాలన్నీ పచ్చదనంతో విరాజిల్లాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన హరితహారం కార్యక్రమం మండల, గ్రామ స్థాయిల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోతుంది. ఏదో మొక్కుబడిగా నాటి.. వాటిని పట్టించుకోకపోవడంతో మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. పటేల్‌పల్లి మండలంలోని పాల్వంచ గ్రామం నుంచి మరువెల్లి శివారు వరకు.. అదే గ్రామం నుంచి గుర్తపు ఉనిరికపల్లి వరకు హరితహారంలో నాటిన మొక్కలన్నీ నీరు లేక ఎండి పోతున్నాయి. మరో వక్క నాటిన మొక్కలకు సంరక్షణ కరువవడంతో కొన్ని మేకలు, గొర్రెలకు ఆహారం అవుతున్నాయి. వెళ్ల నాటి సమయంలో హర్భాటాలు, హంగులు కనపరిచిన అధికారులు, నాయకులు మళ్లీ నాటిన మొక్కల వైపు చూసిన పాపాన పోకపోవడంతోనే మొక్కలు ఎండిపోతున్నాయి. పంచాయతీ ట్రాక్టర్‌లను చెత్త సేకరించడానికి వినియోగిస్తున్నా.. మొక్కలకు నీటిని పట్టడానికి ట్యాంకర్‌ను ఉపయోగించడం లేదు. జాల్లె మానులో ప్రతి ఏటా హరితహారాన్ని చేపట్టి ఆగున్న వరకు కొనసాగిస్తుంటారు. ప్రతిహేటా హరితహారం పేరుతో లక్షలు ప్రభుత్వం లక్షలు ఖర్చు చేస్తున్నా.. ఆక్షరక్షణ మొక్కల సంరక్షణను గాలికి వదిలేశారు. ఎండిన మొక్కల స్థానంలో రీప్లేస్‌మెంట్ చేస్తామని అధికారులు చెప్పినప్పటికీ.. అవి మాటలకే పరిమితమయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీఫీల్డ్ అసిస్టెంట్‌లు మొక్కల పెంపకం పట్ల ఆసక్తి చూపట్లేదని.. ఉన్న స్థాయి అధికారులు కూడా వారిపట్ల చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి దారితీసిందని వలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నర్సరీల్లో సైతం మొక్కలు ఎండిపోతున్నాయని చెబుతున్నారు. ఇప్పటైనా సంబంధిత అధికారులు స్పందించి.. మొక్కల సంరక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

విద్యుత్ కోతలను తీరును నిరసిస్తూ రోడ్డుపై బైటాయింపు

నవతెలంగాణ-పటేల్‌పల్లి

సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజనులు ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంతరాయం ఏర్పడింది. సేవాలాల్ జయంతి ర్యాలీ పట్ల విముక్తతోనే విద్యుత్ అధికారులు కరెంటును నిలిపివేస్తున్నారని ఆరోపిస్తూ సంత్ సేవాలాల్ రోడ్డుపై గిరిజనులు బైటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఈడీఓ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై ప్రధాన రహదారి మీదుగా రాగానే గంట పాటు కరెంటు నిలిచిపోం దంటన్నారు. విద్యుత్ అధికారులు కానాలనే కోరలు పెట్టారని మండి పడ్డారు. సంబంధిత అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు అక్కడి నుంచి లేచేది లేదని పట్టుబట్టారు. విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఎస్సై అందర్నీ కోరడంతో అధికారులు పున రుద్ధరించారు. దీంతో గిరిజనులు అందోళన విరమించారు.

చివరి భక్తుడికి కూడా ఎలాంటి అసౌకర్యం జరగొద్దు

- ఆలయ పరిసర ప్రాంతంలో షాప్లిక్‌ను నియంత్రించాలి
- అమృతగుండంలో నీరు కలుషితం కాకుండా చూడాలి
- కేతకి సంగమేశ్వర కారిర దేవస్థానంలో అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లాలోనే శైవ క్షేత్రాల్లో అతి పురాతనమైన శైవ క్షేత్రంగా కేతకి సంగమేశ్వర ఆలయం ప్రఖ్యాతి గాంచింది. ప్రసిద్ధిచెందిన శ్రావణమాసంలో ఇక్కడికి జిల్లా కలెక్టర్ శరత్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లు పకర్పుదీగా జరగాలని సూచించారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సిఫెర్ ఎల్లయ్య, ఆలయంలో జరిగే ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేతకి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. కావున రద్దీస్థలంలో సురక్షితమైన మంచినీరు, తాత్కాలిక మరుగుదొడ్డుకు తగినవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో పాటు గ్రామంలోని దుకా ణాల వద్ద పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో షాప్లిక్‌ను పుర్తిగా నియంత్రించాలని సూచించారు. ముందు రోజులపాటు భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున సీసీ కెమెరాల ఏర్పాటు పటిష్టంగా ఉండాలని జహీరాబాద్ రూరల్ సీఐ ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతంలో ఐదు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి, 104,108 అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గతం కంటే వైభవంగా ఎలాంటి అపశృతి జరగకుండా విజయవంతం చేయాలని అధికారులను విన్నవించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తాసిల్దార్ రాజారెడ్డి, ఇన్స్పెక్టర్ ఈవో శేఖర్, ఆలయ వైదిక్ వెంకటేశం, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్, మహేశ్‌చాంద్

గత రెండు నెలలుగా పంచాయతీ సహాయ కార్మికులకు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీటీయూ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. బుధవారం తూప్రాన్ మండల కేంద్రంలో ఉన్న కార్మికులతో కలిసి ర్యాలీగా వెళ్లి మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలు గడవలేని పరిస్థితిలో సఫాయి కార్మికులు ఉన్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామపంచాయతీ సఫాయి కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మహశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతరకు కార్మికులకు పంపాల్సిందిగా అధికారులు చెప్పన్నారని.. అయినే రెండు నెలల పెండింగ్ వేతనాలను ఇవ్వకుండే ఏడుపా యల జాతరకు కార్మికులు ఎలా వెళ్లారని ఆసిఫ్ ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల సఫాయి కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మహశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతరకు కార్మికులకు పంపాల్సిందిగా అధికారులు చెప్పన్నారని.. నర్సింగ్ రావు, యాదగిరి, బాలయ్య, సరిత, మల్లమ్మ, నర్సమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆదాని స్టాక్ కుంభకోణంపై విచారణ జరిపించాలి

రూ.1,14 వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదానీ కంపెనీలో పెట్టడం జరిగిందని ఆరోపించారు. అయితే ఓ అంతర్జాతీయ సంస్థ ఆదాని గుదారం బయట పెట్టిందని.. దేశంలో పెద్ద ఎమినీకి కుదురని తేల్చి చెప్పిందన్నారు. ఒక్కసారిగా ఆయన షేర్ మార్కెట్లో పతనం స్టార్ట్ అయిపోయిందన్నారు. దీంతో ఎల్ఐసీ రూ.40,000 కోట్లు, ఎస్బిఐ రూ.9,000 కోట్లు నష్టపోయిందన్నారు. ఇంత భారీ మొత్తంలో ప్రజాధనం ఆవిరైందని.. రాబోయే కాలంలో మరింత ఆవిరి అయ్యే ఆవకాశం ఉన్నదన్నారు. ప్రజల ధనాన్ని ఎవరికి చెప్పకుండా ఆదానికి కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.ఈ విషయంలో సుప్రీంకోర్టు కలుగజేసుకొని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి ఆదానిని కఠినంగా శిక్షించాలన్నారు. తాండూర్, ఎండి షఫీ, శంకరప్ప, సాదక్ అలీ, మహబూబ్ అలీ, మహబూ బాబర్ ఆర్ లక్ష్మి పూల మ్మ మోయిన్, ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు సభకు సన్నాహాలు

సంఘం, మాలపాడు గ్రామాల్లో కురుమ యువత ఆధ్వర్యంలో సన్నాక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగర్ర ధ్రువ్ నాగేష్ కురుమ హాజరై మాట్లాడారు. సంగారెడ్డి పట్టణానికి సదాశివపేట మండలం దగ్గర్లో ఉంది కాబట్టి.. ఇక్కడి నుంచి ఎక్కువ సంఖ్యలో జనాలు రావాలి.. యువకులు ప్రకేంగా తీసుకురావాలన్నారు. జిల్లా కురుమ యువత అధ్యక్షులు కొయ్యల ప్రవీణ్ కుమార్ కురుమ, సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులు, ఆత్మకూర్ ఎంఎ దీసి సత్యనారాయణ కురుమ, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ నాగేష్ కురుమ, కురుమ సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శి కిష్టయ్య కురుమ, సంగారెడ్డి నియోజకవర్గ కురుమ యువత అధ్యక్షులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుతాండాలో కంటి వెలుగు ప్రారంభం

అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన కంటి చూపు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటిలో శుక్లాం ఏర్పడుట, కంటిలో నీళ్ళు రావడం వంటి వాటి వలన కనుచూపు కనిపించకపోవడంతో అనేక ఇబ్బందులు పడే వారన్నారు. ప్రభుత్వం పేద ప్రజలు బాగోగుల కోసం ఆలోచించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి కనుచూపులు కోసం కంటి ఆప్లాలను వంపిణీ చేస్తుందన్నారు. అవసరం ఉన్నవారికి ప్రభుత్వమే ఆపరేషన్లు చేయిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, ఎస్సై సెల్ అధ్యక్షులు రామావత్ నర్సూ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పీరన్న,ప్రధాన కార్యదర్శి ఖవినాష్, ఉప సర్పంచ్ సుగీత, ఎంపీటీసీ మోహన్, పంచాయతీ కార్యదర్శి జగదీశ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్త, వైద్య బృందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ప్రతిభా పరీక్షను విజయవంతం చేయండి

నవతెలంగాణ-జోగిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అందోల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించనున్న పదో తరగతి ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. అందోల్ ఎంఆర్ కృష్ణ చేతం మీదుగా పదో తరగతి టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని బుధ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెస్ట్ క్లాస్ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసిం దుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల సమన్వయ పరిషత్పానానికి ఇది నిర్వహ పోరాటాలు చేస్తూ విద్యార్థులు చదువులోను ముందు ఉండాలని కోరుకుంటామన్నారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సర్వారెడ్డి ఆధ్వర్యంలో ప్రశ్నావళిని రూపొందిస్తున్నారన్నారు. 100 మార్కులకే మల్టిపుల్ ఛాయిసులతో తెలుగు 10, ఇంగ్లీష్ 10, గణిత 30, ఫిజిక్స్ 20, బయాలజీ సైన్స్ 15, సోషల్ స్టడీస్ 15 మార్కులతో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్యాంపులు తీసి బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 9652510276 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, యాకూబ్, అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిస్తే జైలుకే

నవతెలంగాణ-రేగోడు

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే జైలుకు పెళ్లడం ఖాయమని రేగోడు ఎస్సై సత్యనారాయణ అన్నారు. బుధవారం రేగోడు పోలీస్ స్టేషన్‌లో తాలిపల్లి చౌరస్తా వద్ద రేగోడు పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ముగ్గురు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ.. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని సూచించారు, ఫోర్ వీలర్ కార్ డ్రైవింగ్ చేస్తున్నవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు దొరికిన వారికి జైలుకు పంపిస్తాము హెచ్చరించారు.

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిపారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించారు. దీక్షఓగా కె, ఆవంతిక , ఎంతఃకగా ఎస్వే రహమత్, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ అశ్వంత్, ఉపాధ్యాయులుగా, ఏ భవాని శ్రీ, ఎం శైశ్వవి, ఎం శివకుమార్, కె దేవుడు, ఎజే జగదీష్, యశ్వంత్, తనీష్, ఆటం డర్‌గా ఎజే, పవన్ కుమార్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి రాజయ్య జి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు

కోరం లేక సాధారణ సమావేశం వాయిదా

- మెజారిటీ ఉన్న కాంగ్రెస్ ఎంపీటీసీలే గైర్హాజరు
- మాకెందుకులే అనే కోవాలో ప్రతిపక్ష ఎంపీటీసీలు
- ఎంపీటీసీల అవిశ్వాసాలపై పలితీలను?

నవతెలంగాణ-ఝరాసంగం

సర్వసభ్య సాధారణ సమావేశం బుధవారం జరగాల్సి ఉండగా.. కోరం లేక వాయిదా పడింది. మండలంలో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ వారే అయినప్పటికీ కాంగ్రెస్ ఎంపీటీసీ ఇప్పం లేకనే సమావేశానికి హాజరు కాలేదని గుసగుస వినబడుతున్నాయి. ఇక మిగిలిన బీఆర్ఎస్ ప్రతిపక్ష ఎంపీటీసీలు మాకెందుకులే అని సమావేశానికి హాజరు కాలేదు. నిర్దేశించిన సమయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కేవలం ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడంతో సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖల అధికారులు ఎంపీడీవో కార్యాలయం నుండి వెనుతిరిగారు. మొత్తంమీద ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావడం ఇష్టం లేకనే గైరాజరు అవుతున్నారని, కోరం లేకపోవడానికి గల కారణాలపై అనేక రకమైన చర్చ ప్రజలో కొనసాగుతోంది. మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు చేపడుతూ 'సన్నాస కాబట్టే.. ఎంపీపీ పై కూడా ఏమైనా అవిశ్వాసాలు పెట్టే ప్రక్రియ ఏమైనా ఉందా? అని పరిశీలన చేస్తున్నారు. గతంలో అవిశ్వాసం పెట్టి ఎంపీపీల మార్పు జరిగిది. స్థానిక సంస్థలకు సంబంధించి మండల పరిషత్‌లో ఏవైనా అవిశ్వాసాలు పెట్టే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అని అసంతృప్త ఎంపీటీసీలు ఆరా తీస్తున్నారు.ఈ సభ వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని.. సమన్వయం ఎన్ని సార్లు విన్నవించిన పరిష్కారాలు కావడం లేదని కూడా కొందరు సమావేశాలకు హాజరు కావడం లేదని తెలుస్తోంది. గ్రామా లలో తమకు ఎలాంటి కర్చీలు లేకపోవడంతో ఎంపీటీసీలు నిరాశ చెందుతున్నారు. మొత్తం మీద సాధారణ సమావేశం నామమాత్రంగా నిర్వహించి వేలు రుబువు కుంటున్నారని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.

మెజార్టీ సభ్యులు లేకనే సభ వాయిదా..

-ఎంపీపీ, కటికే దేవదాను

సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి ఒకటి రెండో వంతు కోరం లేకనే సభను వాయిదా వేయడం జరిగింది. సమావేశానికి అందరూ సభ్యులు హాజరు కావాలని కోరాం. చిన్నచిన్న సాకులతో సమావేశానికి హాజ రుకావడం లేదని సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖల అధికారులు ఎంపీడీవో కార్యాలయం నుండి వెనుతిరిగారు. మొత్తంమీద ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావడం ఇష్టం లేకనే గైరాజరు అవుతున్నారని, కోరం లేకపోవడానికి గల కారణాలపై అనేక రకమైన చర్చ ప్రజలో కొనసాగుతోంది. మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు చేపడుతూ 'సన్నాస కాబట్టే.. ఎంపీపీ పై కూడా ఏమైనా అవిశ్వాసాలు పెట్టే ప్రక్రియ ఏమైనా ఉందా? అని పరిశీలన చేస్తున్నారు. గతంలో అవిశ్వాసం పెట్టి ఎంపీపీల మార్పు జరిగిది. స్థానిక సంస్థలకు సంబంధించి మండల పరిషత్‌లో ఏవైనా అవిశ్వాసాలు పెట్టే అవకాశాలు ఏమైనా ఉన్నాయా?

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

నవ తెలంగాణ-సిద్దిపేట

జిల్లా వ్యాప్తంగా ఎస్సీ విభాగంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము విజయకుమార్ అన్నారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తానారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ జస్వంత్ రెడ్డి, జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులు మామిడాల శ్రీనివాస్, అనంతుల శ్రీకృష్ణ, కృష్ణారెడ్డి, రవీందర్ గౌడ్, ఖ్గర్, బింగి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మద్దూరు

మాజీ టీపీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలను మద్దూరు దూల్మిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పొన్నాల లక్ష్మయ్య గెలుపు ఖాయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దూల్మిట్ట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నాచగోని మహేష్ గౌడ్ భీమగోని సాగర్ గౌడ్, చెప్యాల అనిల్, కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు మంద శ్రీనివాస్, పెరబోయిన రాజు, నాచగోని రాజు, సురేష్ పాల్గొన్నారు.

అడిషనల్ సీపీని కలిసిన పాట్లపల్లి ఆలయ ఈవో

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సిద్దిపేట అడిషనల్ సీపీ సందేపోగు మహేందర్‌ను బుధవారం పొట్లపల్లి ఆలయ ఈవో విశ్వనాథ శర్మ గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల కలిసి పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో మార్క అనిల్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, నరసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బట్టల దుకాణం సరిగ్గా నడవక నష్టాల్లో ఉండగా చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురైన వ్యక్తి తన దుకాణంలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపారున వివరాల ప్రకారం... చేగుంట మండలం చందాయిపేటకు చెందిన బిట్ల రాజు (35) గత కొంత కాలంగా తూప్రాన్‌లో నివాస ముంటున్నాడని తెలిపారు. కాగా తూప్రాన్‌లో శ్రీహర్ష ఫ్యాషన్ బట్టల షాపును నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడని తెలిపారు. పెట్టిన బట్టల షాపు సరిగా నడవక పోవడంతో నష్టాల్లో ఉంది. దాంతో చేసిన అప్పులు పెరిగి పోవడంతో అప్పులు ఎలా తీర్చలేక మనస్థాపానికి గురై ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది బుదవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో తన షాపులోనే మెట్ల వద్ద ఉన్న కొండికి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు తూప్రాన్ ఎస్ఐ సురేష్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అధికారులపై రాజకీయానిదే పైచేయి!

- కొందరు అధికారులు మనోవేదనకు గురవుతున్నట్లు సమాచారం
- నేతల హస్తాల్లో తలాముసకులవుతున్న అధికారులు
- అసంతృప్తిగానే అధికారులు పాలన కొనసాగిస్తున్నారని వినికిడి

నవతెలంగాణ-బెజ్జంకి

అహర్నిశలు కష్టపడి ఉన్నత చదువులు చదివి నిరుపేద ప్రజలకు ఏదో సేవ చేయాలన్న లక్ష్యంతో ఉన్నత శ్రేణి ఉద్యోగాలు సాధించిన కొంతమంది అధికారుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పాన్ని రాజకీయ నాయకులు సదరు అధికారులను హస్తాల్లో పెట్టుకొని వారికనుగుణంగా పనులు చేయించుకుంటున్నారని ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి.సామాన్య ప్రజలకు అధికారులు సేవలు అందించకుండ చేయక పోవడం బాధాకరమని కొన్ని సందర్భాల్లో కొందరు రాజకీయ నాయకులు చెబుతూనే నిరుపేద కుటుంబీకులకు సంబంధించిన పనులు పలు కార్యాలయాల్లో ముందుకు సాగకుండా మగ్గిపోతు న్నాయని ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ప్రధానంగా భూ తగాదాలు, ఆస్తి పంచాయతీలు, రాజకీయ తగాదాలు ఉన్నాయి. కొన్ని కేసులపై నిరుపేదలు ఉన్న తాధికారులను కలిసి వారి గోడు వెళ్ళ బోసుకునే తరు ణంలో రాజకీయ నాయకులు ఫోన్ల ద్వారా అధికా రులను నయానా భయానా మభ్యపెట్టి ఆ కేసులను కావాలనే పక్కన పెట్టించి కాలయాపన చేపిస్తున్నట్లు బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యం వీరభో జ్యం అన్న నానుడికి చందంగా పరిపాలన సాగిస్తున్న కొందరు నాయకులు అధికారులను పావుల్లాగా వాడుకొని వారి చదువుకున్న చదువుకు అధికారానికి ప్రాధాన్య కల్పించకపోవడం బాధాకరమని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులను గుప్పిట్లో యథేచ్ఛగా పనులు చేసుకుంటున్న నాయకులు

కొంతమంది రాజకీయ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించుకుంటూ జిల్లా,మండల స్థాయి అధికారులను సైతం గుప్పిట్లో ఉంచుకొని తమకు అవసరమైన పనులను ఒత్తిడితో చేయించుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.తప్పు చేస్తున్నామని తెలిసినప్పటికీ అధికారులు సైతం చేసేది ఏమీ లేక రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తమకు ఇష్టం లేని పనులు సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది.దీంతో పేదలకు సేవ చేయాలన్న సంకల్పం రాజకీయ నాయకుల చర్యలతో నెరవేరడం లేదన్నట్లు తెలుస్తోంది.కొంతమంది నిజాయితీ అధికారులు మాత్రం అలాంటి నాయకులకు తలోగ్గకుండా పేదలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తున్నప్పటికీ రాజకీయ నాయకులు లేనిపోని ఆటంకాలు సృష్టిస్తూ అధికారుల పనులను పరోక్షంగా అడ్డుకుంటునట్లు సమాచారం.

నేతల కబంధహస్తాల్లో తలాముసకులవుతున్న అధికారులు

ప్రస్తుతం మండల వ్యాప్తంగా భూమి తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు తడబడుతున్నట్లు తెలుస్తోంది. కొంత మంది బడా రాజకీయ నాయకులు పేద ప్రజలకు సంబంధించిన కొన్ని భూములను,అసైన్డ్ భూములను యదేచ్ఛగా కబ్జా చేసుకుంటూ వాటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శల వస్తున్నాయి. కొంతమంది బాధితులు ఉన్నతాధికారులను కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నప్పటికీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వాటిని పరిష్కారమవ్వడం లేదని సమాచారం. అప్పటికే కొంతమంది అసంతృప్తిగానే పాలన కొనసాగిస్తున్న సదరు ఉన్నతాధికారులను కలిసి వారితో సంధి కుదుర్చుకొని భూ సమస్యలను పరిష్కరించకుండా పెండింగ్ లో ఉంచుతున్నట్లు తెలుస్తుంది. అయితే బాధితులు అధికారుల తీరు పట్ల విసిగి వేసారి కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నప్పటికీ ఆ కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ నాయకులు పేదల కడుపును కొడుతున్నారని వినికిడి. దీంతో బాధితులకు తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందో లేదో అన్నట్లు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

అసంతృప్తిగా పాలన సాగిస్తున్న అధికారులు

ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే ఎంతో కష్టపడాల్సి ఉంటుంది.ఎన్నో పరీక్షలను దాటుకుంటూ ఉన్నత స్థాయి ఉద్యోగం పొందిన కొందరు అధికారులు అసంతృప్తిగానే పాలన కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక లక్ష్యం అనుకొని ఉద్యోగం సాధించినప్పటికీ ఆ లక్ష్యం చేరే క్రమంలో ఎన్నో సవాళ్లను అధికారులు ఎదుర్కొంటున్నారు.శాసించే స్థాయిలో అధికారం ఉన్నప్పటికీ కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అసంతృప్తిగానే పాలన కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలేన్నుకున్న మండలంలోని కొందరి ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండా చూసీ చూడనట్లు వ్యవహరించాలని పలువురు రాజకీయ నాయకులు అధికారులకు అదేశాలు జారీ చేస్తున్నారని.. చేసేదేమి లేక వ్యవహరించాల్సిన పరిస్థితులు తప్పడం లేదని అధికారులు మనోవేదనకు గురవుతున్నట్లు సమాచారం.

ఘనంగా మాజీ మంత్రి పొన్నాల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చేర్యాల

టీపీసీసీ మాజీ చీఫ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో పొన్నాల లక్ష్మయ్య నేతృత్వంలో జనగామ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నర్సయ్య పంతులు, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్, ముస్త్యాల తార-యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, ఆకునూరు ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు కూరపాటి మధుసూదన్, కాటం శ్రీనివాస్, వెలుగల దుర్గయ్య, బుడిగె రమేష్, సుతారి రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణంతో పాటు మన ఊరు మన బడి కింద మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ నర్సింలు తెలిపారు. మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి (పీటి) గ్రామంలో 25 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం మంజూరైంది. బుధవారం నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనం పనులను ఆయన పరిశీలించారు. పంచాయతీ భవన పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమంలో మొత్తం 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అందులో అదనపు గది నిర్మాణం కోసం 13 లక్షలు కాగా వివిధ మరమ్మత్తుల కోసం 7 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అదనపు గది నిర్మాణం కోసం త్వరగా పనులను ప్రారంభించాలని మరమ్మత్తు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని సూచించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, పీఆర్ ఏఈ జుంకిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను లంబాడి ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం తూప్రాన్‌లో ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంత్ సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే లంబాడిలకు సముచిత న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చిన్న తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా కోఆర్డినేటర్ రాధోడ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో నర్సంపల్లి తండా, మల్కాపూర్, ఇస్లాంపూర్, తిమ్మాయిపల్లి తండాలకు చెందిన లంబాడి మహిళలు తమ వేశధారణలో సంప్రదాయ నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గోపి నాయక్, నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.